VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

విశాలాంధ్ర

7 సంపుటి] విజయవాడ * 2 ఫిబ్రవరి 1959 * సోమవారం [సంచిక 311

రూర్‌కెలా ఉక్కుఫ్యాక్టరీ మొదటి ఫర్నెస్ ప్రారంభోత్సవం

రూర్‌కెలా, ఫిబ్రవరి 1

పశ్చిమ జర్మనీ సహాయంతో రూర్కెలావద్ద నిర్మిస్తూన్న ఉక్కుఫ్యాక్టరీలోని మొదటిబ్లాస్ట్ ఫర్నెస్ ప్రారంభోత్సవం రేపు మంగళవారం జరుగుతుంది. ఈ ప్రారంభోత్సవం జరిపేందుకు రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్ మంగళవారం వస్తున్నారు.

Iris Inks for ALL PENS IN FIVE COLOURS

ఐరిస్ సిరాలు

ఫౌన్‌టెన్ కలాలకు చాలా మంచివి.

తయారు చేయువారు.

Research Chemical Laboratories,
Madras-4, Bangalore-3, New Delhi-1.

బంజర్లను పేదలకు పంచాలని నల్లగొండలో ప్రజా ప్రదర్శన

జిల్లా కలెక్టరువద్దకు 10,000 మంది ప్రజల రాయబారం : వినతిపత్రం సమర్పణ

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

పోరంబోకు, బంజరు భూములను పేదలకు పంచాలని కోరుతూ జనవరి 29 వ తేదీన నల్లగొండ పట్టణంలో పది వేలమంది ప్రజలు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

అనేక సంవత్సరాలుగా తాము సాగుచేస్తున్న పోరంబోకు, బంజరు భూముల పట్టాలు తమకు మంజూరు చేయాలని కోరుతూ ఈ ప్రదర్శకులు వినతిపత్రాలను జిల్లాకలెక్టరుకు, తహశీల్‌దారుకు అందజేశారు.

జిల్లా కలెక్టరు, తహశీల్‌దారు తమ కార్యాలయాలనుంచి బయటకు వచ్చి, ఈప్రదర్శకులు అందజేసిన వినతిపత్రాలు తీసుకొని, ఈ విషయంలో తగుచర్యలు తీసుకొనగలరని వాగ్దానం చేశారు.

అటుతర్వాత కొత్త అంగడిలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీయుతులు చి. వెంకట రామారావు, దొడ్డా నర్సయ్య, ధర్మభిక్షం, రాఘవరావు, నంద్యాల శ్రీనివాసరెడ్డి, సంకం అబ్బయ్య మున్నగువారు ప్రసంగించారు. బంజరు భూములకు పట్టా లిచ్చు విషయంలో ప్రభుత్వం పక్షపాతం ప్రదర్శిస్తున్నదని వీరు విమర్శించారు.

పట్టాలివ్వడంలో ప్రభుత్వం పక్షపాతం ప్రదర్శిస్తోందని బహిరంగసభలో విమర్శ

మొరార్జీ రాజీనామా?

ఢిల్లీలో గట్టి వదంతులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి తమ పదవికి రాజీనామా యిచ్చారన్న వదంతి ఢిల్లీలో ప్రబలంగా వినవస్తున్నది. ఈ వదంతులు ప్రధాని నెహ్రూ మొన్న గాంధీ జయంతి సభలో ఖండించిన పిమ్మట కూడా మొరార్జీకి సన్నిహితులుగా వున్న వర్గాలవారు ఆర్థికమంత్రి రాజీనామా చేసినమాట నిజమేనని అంటున్నారు.

ఈ వదంతులలోని అంతరార్థం ఏమిటో వచ్చే పార్లమెంటు సమావేశంలో వెల్లడి కావచ్చు. (వి. వి.)

ఆంధ్రరాజధానికి ఆచార్య రంగా రాక

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

ఆచార్య ఎన్. జి. రంగాగారు హడావిడిగా ఢిల్లీనుంచి విమానంలో నేడిక్కడకు వస్తున్నట్టు తెలుస్తున్నది. ఆయన ఈ రాత్రే విజయవాడకు బయలుదేరి వెడతారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఏర్పడిన తాజా పరిణామాలను గురించి స్వయంగా తెలుసుకోవటానికి ఆయన ఇక్కడకు వస్తున్నట్టు తెలుస్తున్నది. (వి. వి.)

విజయలక్ష్మి పండిట్

బొంబాయి, ఫిబ్రవరి 1

బ్రిటీషులోని భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్ లండన్ నుండి విమానంలో బొంబాయిచేరారు.

అమెరికావారి జ్ఞానోదయం

అణుబాంబర్ల గస్తీ విరమణోద్దేశం

వాషింగ్టన్, జనవరి 31

అణు, హైడ్రోజన్ బాంబులతో అమెరికా విమానాలు నిరంతరం గస్తీ తిప్పుతూ ఉండడం ప్రస్తుతం అనవసరమనే అభిప్రాయాన్ని అమెరికా వైమానికశాఖ నాయకులు వచ్చారని, అమెరికా రక్షణశాఖ ప్రతినిధి విలేఖరులకు తెలిపారు.

ఒక్క అమెరికా కోస్తాప్రాంతాల్లోనేకాకుండా, బ్రిటిష్ దీవులపైన కూడా ఇలాంటి అమెరికా బాంబర్ విమానాలు కొంతకాలంగా 24 గంటల గస్తీ తిరుగుతూన్న విషయం పాఠకులకు విదితమే. అమెరికాలోనూ, బ్రిటన్‌లోనూ ఇలాంటి విమానాలు అణు, హైడ్రోజన్ బాంబులతో సహా రెండు మూడు కూలిపోవడమూ, దానిపై ఈ గస్తీకి వ్యతిరేకంగా బ్రిటన్‌లోనే కాకుండా అమెరికాలో కూడా ప్రజాందోళన బయలుదేరడమూ పాఠకులకు తెలిసినదే.

నాగపూర్ నిర్ణయాలపై రంగాగారి దాడి

సహకార వ్యవసాయం రైతులను బానిసలుగా చేస్తుందని ఆరోపణ

దొడ్డాగ, (పంజాబు) జనవరి 31

నాగపూర్ కాంగ్రెసు మహాసభ తీర్మానాలను ప్రజలంతా తీవ్రంగా ప్రతిఘటించాలని పార్లమెంటు సభ్యుడు ఆచార్య రంగాగారు పంజాబు రాష్ట్ర కిసాన్ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో ప్రజల వద్దనుంచి కొత్తగా ఆమోదముద్ర బడసేదాకా కాంగ్రెసు ప్రభుత్వాలు నాగపూర్ మహాసభ నిర్ణయాలను అమలు జరపరాదనికూడా శ్రీ రంగాగారు అన్నారు.

నాగపూర్ మహాసభ తీర్మానాలు ప్రజాస్వామిక సోషలిస్టు మూలసూత్రాలకి పూర్తిగా విరుద్ధమైనవనీ, సోవియట్ యూనియన్‌లో వలె ప్రభుత్వపరమైన సోషలిజాన్ని భారతదేశంలో స్థాపించటానికి ఆ తీర్మానాలు దారితీస్తాయనీ ఆచార్య రంగాగారు విచక్షించారు. ఈ తీర్మానాలు అమలుజరిపితే ప్రజలంతా రాజకీయ, ఆర్థిక బానిసలుగా మారిపోతారని ఆయన బెదిరించారు.

సహకార వ్యవసాయంవల్ల ఆర్థిక స్వేచ్ఛ అంతరించిపోతుందనీ, ఉద్యోగుల పెత్తందారీతనం పెచ్చుపెరుగుతుందనీ, పట్టణ ప్రజల ఆదాయాలపై పరిమితులు విధించవప్పుడు ఒక్క వ్యవసాయ రంగంలోని ఆదాయాలపైన పరిమితులు విధించటం సాంఘిక అపచారమని శ్రీ రంగాగారు ఆక్షేపించారు.

వ్యక్తి ఆస్తి రక్షణకు పాటుబడే రాజకీయశక్తులనుమాత్రమే గ్రామీణ ప్రజలు బలపర్చాలనీ, గ్రామ ప్రజలు నైతిక్యంతో ఇందుకు ఉపక్రమించాలనీ ఆయన అన్నారు.

ఆదాయంపై పరిమితులు విధించటమే తప్పనిసరి అయితే, మొత్తం అన్ని రంగాలలోనూ ఒకేసారి ఆ పరిమితులు విధించాలని ఆయన అన్నారు.

రైతు కుటుంబ ఆర్థిక వ్యవస్థను పదిలపర్చవలసిందేనని ఆయన చెప్పారు. వ్యవసాయదారుల రాజకీయ, ఆర్థికాది కార్యకలాపాలపై ప్రాబల్యం సంపాదించటం కోసం మాత్రమే ఈ సంస్కరణలను మంత్రివర్గీయులు తీసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు.

వ్యవసాయదారులకు ఈ సంవత్సరం చాలా గడ్డు యేడాది. కమతాలపై పరిమితులు విధించే బిల్లులు శాసనం కాకుండా వ్యవసాయదారులు నిరోధించటం తక్షణ కర్తవ్యమని శ్రీ రంగాగారు పేర్కొన్నారు.

ఈ యేడు, వచ్చే రెండేళ్ళలోను కూడా ఈ సంస్కరణలకు వ్యతిరేకంగా పెద్ద ఆందోళనోద్యమం సాగించాలని ఆచార్య రంగా అన్నారు.

పశ్చిమ జర్మనీలో భారత ప్రభుత్వం ఒక భారత వాణిజ్య సంస్థను నెలకొల్ప నిశ్చయించింది.

శ్రీ రామస్వామిగారి నిరాహార దీక్ష

అఖిలపక్ష సభ ఏర్పాటు

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

పార్లమెంటు సభ్యుడు శ్రీ పురి రామస్వామిగారు నిరాహారదీక్షప్రారంభించి నేటికి 14 రోజులైంది.

శ్రీయుతులు గోపాలరావుఎక్బోటే, వి. కె. భగే, తదితరులు నిన్న శ్రీరామస్వామిగారిని దర్శించి, పరామర్శించారు.

ఈ వేళ సాయంత్రం డాక్టరు చెన్నారెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష సభ జరుగబోతున్నది. ఈ సభలో కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులతోసహా అన్ని పార్టీల ప్రతినిధులు ప్రసంగిస్తారు.

రిక్షాలపై ఇద్దరు ప్రయాణీకులకు అనుమతి

త్వరలో ప్రభుత్వ ఆదేశం సంభవం

రిక్షాలు తగ్గించాలన్న పూర్వ నిర్ణయానికి కూడా స్వస్తి

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాద్, ఫిబ్రవరి1

రిక్షాల సంఖ్యను సాలీనా పది శాతం తగ్గించాలనీ, రిక్షాలపై ఒక్కయమాత్రమే ప్రయాణం చేయాలనీ ఆదేశిస్తూ లోగడ జారీచేసిన ఉత్తర్వులను ఆంధ్రప్రభుత్వం త్వరలో ఉపసంహరించబోతున్నదని తెలుస్తోంది.

హైద్రాబాద్ రిక్షా యజమానుల సంఘ అధ్యక్షుడు ఈ విషయాన్ని నేడిక్కడ వెల్లడించారు. ఆయన హోమ్‌మంత్రితో మాట్లాడిన పిమ్మటనే పైవిషయం పత్రికా విలేఖరులతో చెప్పారు.

కాంగ్రెస్‌నుంచి శ్రీచెన్నారెడ్డి బర్తరఫ్

మూడేళ్ళ పర్యంతం ఇది వర్తిస్తుందని ఎపిసిసి కార్యవర్గ తీర్మానం

(విశాలాంధ్ర విలేఖరి)

హైద్రాబాదు, జనవరి 31

ఆంధ్ర కాంగ్రెసు తిరుగుబాటుదార్ల నాయకుడైన డాక్టర్ చెన్నారెడ్డిగారిని మూడేళ్ళపాటు కాంగ్రెసు నుంచి బర్తరఫుచేస్తూ నేటి సాయంత్రం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గంవారు తీర్మానించారు.

కార్యవర్గంవారు నేటి సాయంత్రం గాంధీ భవనంలో సమావేశమై తిరుగుబాటుదార్లపై సుదీర్ఘమైన తీర్మానం చేశారు. తిరుగుబాటుదార్లు ఇటీవల విజయవాడలోసమావేశమైచేసిన తీర్మానంలో పేర్కొన్న ఆరోపణల నన్నింటినీ తిరస్కరించారు. వారిలాంటి వైఖరితీసుకొన్నందుకు విచారం వెలిబుచ్చారు. రాజకీయంగా కొంతమంది వ్యక్తులకు గల ఆశలు ఆడియాసలు కాగా వారీ విధంగా కాంగ్రెసునుంచి వైదొలగడానికి నిశ్చయించారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

అయితే ఒక చెన్నారెడ్డిగారిని బర్తరఫుచేసే భాగం తప్ప మిగిలిన వారిపై ఎట్టి క్రమశిక్షణాచర్య ఈ కార్యవర్గ తీర్మానంలో లేదు.

ఆంధ్ర కాంగ్రెసు కార్యవర్గంవారు చేసిన తీర్మానం పూర్తి పాఠం యిది:

కొంతమంది కాంగ్రెసు శాసన సభ్యులు ఇటీవల విజయవాడలో సమావేశమై భారత జాతీయ కాంగ్రెసు నుంచి విడిపోయి కొత్త రాజకీయ పార్టీని ఏర్పచుకోవాలని తీర్మానించుకోవడం చాలా శోచనీయమని ఏపిసిసి కార్యవర్గంవారు భావిస్తున్నారు.

కాంగ్రెసు నుంచి విడిపోవాలని వారు గైకొన్న నిర్ణయానికి వారి తీర్మానంలో పేర్కొన్న అంశాలు కారణాలు కావనీ, కొద్దిమంది వక్తుల్య రాజకీయ ఆశలు అడియాసలవడమే అందుకు కారణమనీ ఈ కార్యవర్గంవారు అభిప్రాయపడుతున్నారు. ఇలాంటి వ్యక్తులిప్పుడు తమ స్వంత రాజకీయ పార్టీని నిర్మించుకోవడం కోసం తమ మిత్రులను పోగుచేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

ప్రపంచంలో ఎక్కడచూసినా ప్రజాతంత్ర జీవితవిధానం అనేక విపుల స్వరూపాల్లో కనిపిస్తుంది. ప్రత్యేక సిద్ధాంతాలుగల రాజకీయ పార్టీలు ఉండడమనేదిఅందులో ఒకటి. భారత రాజ్యాంగమూ, ఆ రాజ్యాంగాన్ని ప్రస్తుతం అమలు జరుపుతూన్న భారతజాతీయ కాంగ్రెసూ ఈ సంప్రదాయాలనుస్వీకరించి ప్రజాభిప్రాయం స్వేచ్ఛగా ప్రకటితమవడానికిఅవకాశం కల్పించాయి. ఒక రాజకీయపార్టీలో కూడా అభిప్రాయభేదాలు పొడసూపినప్పుడు పరస్పర చర్చలద్వారా వాటిని పరిష్కరించుకోవాలి. అలా ఒక అంగీకారానికి రాలేక పోయినప్పుడు అధిక సంఖ్యాకుల అభిప్రాయానికి అన్నలభిస్తుంది. ఇప్పుడు నిర్ప్రదాయ విరుద్ధమైన కొత్తదారిని తొక్కడానికి నిర్ణయించుకొన్న ఈమిత్రులు సర్వాంగీకారమైన ప్రజాతంత్ర సూత్రాలనుల్లంఘించి నలుగురూ నిందించే పద్ధతిని చేపట్టిన వారవుతున్నారు. ఇది కేవలం పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమేకాకుండా సర్వప్రదాయాలన్నింటికీకూడా విరుద్ధమైనది.

వారు చేసిన తీర్మానంలో అనవసరమైన ఆరోపణలు కూడా వున్నాయి. వాటినన్నిటినీ ఈ కార్యవర్గంవారు తిరస్కరిస్తున్నారు. సంజీవరెడ్డిగారి స్వంతముఖాన అంటూ లేదు. కాంగ్రెసు ప్రయోజనాలు తప్ప ఆయనకు స్వార్థ ప్రయోజనాలేవీ లేవు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఆయన జేబు సంస్థ అనడం కుచ్చితం.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ జిమ్మా సంస్థగా తయారయిందనడం అసంస్థను బలపరచి ప్రజాసేవాసంస్థగా దానికి ప్రస్తుత రూపాన్ని కల్పించిన ఆంధ్రప్రజల, విజ్ఞతనే అవమానపరిచినట్లు కాగలదు. ఆంధ్రదేశంలో ప్రజాస్వామ్యం మనగలగాలంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీవల్లనే సాధ్యమవుతుంది కాని ఇప్పుడు దాన్ని విమర్శిస్తూన్నటువంటి క్రమశిక్షణా రహిత వ్యక్తులనుంచి కాదు.

బందుప్రీతి, ఆశ్రితపక్షపాతం, అవినీతి, పరిపాలనా వ్యవహారాల్లో జోక్యం వున్నదంటూ ప్రభుత్వంపై చేసిన ఆరోపణలు కేవలం దుష్ప్రచారం తప్ప మరేమీ కావు. ఇలాంటివి వున్నట్లు ఏ ఉదంతాన్నయినా ఈ తిరుగుబాటుదార్లుకాని, మరొకరు కాని చూపించినట్లయితే దాన్ని గురించి దరియాప్త్ జరిపించి ఫలితాలను ప్రకటించగలమని కార్యవర్గంవారు హామీ ఇస్తున్నారు.

అప్పుడప్పుడు వెలువడుతూ వచ్చిన కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలు, కార్యక్రమాలు, విధానాలను రూపొందించినవారిలో వీరుకూడా ఉన్నారు. పంచవర్ష ప్రణాళికలను వీరు ఆమోదించారు. పన్నులచట్టాలను కూడా వీరు ఆమోదించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుకమిటీ ఆమోదాన్ని, రాష్ట్రంలోగల అనాసక్త జనామోదాన్ని బడసి రాష్ట్రంలో చక్కగా అమలుజరిగి అఖిలభారత ప్రశంస లందుకొన్న ఈ చర్యలను వీరిప్పుడు బాహాటంగా విమర్శించడం విచిత్రంగావుంది.

ఆంధ్రప్రదేశ్‌లో భావ సమైక్యత ఇంకా సిద్ధించలేదని చెప్పడం ఒక రాజకీయపుత్తెత్తు తప్ప మరొకటికాదు. ఈ తిరుగుబాటుదార్లు ఎన్నో తంత్రాలు పన్నుతున్నప్పటికీ సమగ్ర ఏకీకరణ కోసం సర్వయత్నాలూ జరుగుతున్నాయని కార్యవర్గంవారు సంతృప్తి వెల్లడిస్తున్నారు.

తాము చేసిన ఫిర్యాదులపై కాంగ్రెసు అధిష్టాన వర్గంవారు విచారణ చేయలేదన్న ఆరోపణనుకూడా ఈ తిరుగుబాటుదార్లు చేశారు. ఈ తిరుగుబాటుదారుల శిక్షణా రాహిత్యంపట్ల ఔదార్యాన్ని, సహనాన్ని ప్రశంసనీయమైన నిగ్రహాన్ని ప్రదర్శించిన అధిష్టాన వర్గంపైన ఇలాంటి ఆరోపణలు చేయడం దారుణం.

క్రమశిక్షణ ఏనాడూ భారతీయ రాజకీయ పార్టీలు మార్చేవాళ్ళ తీర్మానాలు చూసి మోసపోవద్దని కార్యవర్గం వారు ఆంధ్ర ప్రజానీకానికి విన్నవించి చెప్తున్నారు.

శ్రీమతి ఇందిరా గాంధీకి ఆహ్వానం

హైద్రాబాద్, ఫిబ్రవరి 1

ఏప్రిల్ 25, 26 తేదీలలో ఖమ్మంలో జరిగే ఆంధ్ర ప్రదేశ్ రాజకీయ మహాసభను శ్రీమతి ఇందిరాగాంధి ప్రారంభించవచ్చునని తెలుస్తోంది.

ఈ మహాసభ ప్రారంభకులుగా శ్రీమతి ఇందిరాగాంధీని ఆహ్వానించాలని ప్రదేశ్ కాంగ్రెసు సంఘం నిశ్చయించింది.

ఉద్యోగ కల్పన సలహా సంఘం

న్యూఢిల్లీ, జనవరి 31

ఉద్యోగ కల్పన సలహాసంఘాన్నొకదానిని కేంద్రప్రభుత్వం నియమించింది. 30 మంది సభ్యులు గల ఈ సంఘానికి కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

లోక్‌సభ నుంచి శ్రీయుతి పార్వతీ కృష్ణన్ (కమ్యూనిస్టు), శ్రీ పి. సి. శర్మగార్లనూ, రాజ్యసభ నుంచి శ్రీ ఆర్. ఎమ్. దాతే, ఆర్. ఎమ్. పాటిల్ గార్లను ఈ సంఘంలోకి తీసుకొన్నారు.

మూడునెలల్లో పెద్దపోరాటం

మహా గుజరాత్ జనతా పరిషత్ నిర్ణయం

కాంబే, జనవరి 31

మహాగుజరాత్ సాధనకు మూడు నెలలలోగా విస్తృత ప్రాతిపదికపైన మహోద్యమం ప్రారంభించాలని మహాగుజరాత్ జనతా పరిషత్ కార్యవర్గం నిర్ణయించింది.

జనతా పరిషత్ సభ్యత్వాన్ని వచ్చే మూడు నెలలలోను రెండు లక్షలకు పెంచాలనీ, పోరాటనిధి వసూలు చేయాలనికూడా తీర్మానించారు.

గుజరాత్ రాష్ట్రం అంతటా మార్చి 31 తేదీన "మహాగుజరాత్ దినోత్సవం" జరపాలని నిశ్చయించారు.

నాజర్‌తో రష్యా రాయబారి సంభాషణలు

కైరో, జనవరి 31

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో సోవియట్ రాయబారి కిసెలెవ్ యీ వారంలో కర్నల్ నాజర్‌ను రెండుసార్లు కలుసుకున్న తర్వాత సోవియట్ కమ్యూనిస్టు పార్టీ మహాసభకు హాజరవడంకోసం నేడు విమానంమీద మాస్కోకు బయలుదేరి వెళ్లారు.

పశ్చిమయూరప్ రాజధానులకు డల్లెస్ యాత్ర

వాషింగ్టన్, జనవరి 30

అమెరికా విదేశాంగమంత్రి డల్లెస్ మంగళవారంనాడు విమానంలో యూరప్ వెళ్తున్నారు. లండన్‌లోనూ, పారిస్‌లోనూ, బాన్‌లోనూ ఆయా ప్రభుత్వాలతో జర్మనీ, బెర్లిన్ సమస్యలను గురించి ఆయన సమాలోచనలు జరుపుతారని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

హంగరీలో అమెరికా దౌత్యప్రతినిధుల అక్రమ చర్యలు

బుడాపెస్ట్, జనవరి 31

హంగరీలోని అమెరికా దౌత్య ప్రతినిధివర్గ కార్యకలాపాలు హంగరీ క్షేమానికి భంగకరంగా ఉంటున్నాయనీ, ఆ కారణంచేత ఆ కార్యకలాపాలపై పరిమితులను విధించవలసి వచ్చిందనీ హంగరీ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

ఏమో అనుకొన్నాను. గాని దేశంకోసం పోరాడటంకంటె సొంత విషయాలకోసం పోరాడటం ఎంతో కష్టం. నేను జైలునుంచి విడుదల కాగానే మంజరివచ్చి స్వాగతం చెప్పింది. నేను లేని సమయంలో ఆ రామదాసు మా ఆస్తి వేలం వేయించి మా చెల్లెల్ని వీధిలో పెట్టాడట! సమయానికి భజగోవిందం వచ్చి రామదాసును గురించి ఇంకా చాలా విషయాలు చెప్పాడు. ఈ రామదాసు మా చెల్లెలి కాపురం చెడగొట్టడం కాకుండా, మంజరిని తన కొడుక్కు చేసుకుని నాకు కాకుండా చెయ్యాలని కూడా చూస్తున్నాడు.

మా చెల్లెల్ని ఎలాగో రామదాసు ఇంట చేర్చాను. ఆ ఏర్పాటు నాకు బాగా లేకపోయినా మా చెల్లెలు తృప్తి పడింది. ఇక నా సమస్య మిగిలింది. అది పరిష్కారం కావటానికిగాను భజగోవిందం నాచేత రాజావేషం వేయించాడు. ఈ మోసం ముకుందరావుమీద పారింది. కాని నాకే బొత్తిగా నచ్చలేదు. నేను ఆదర్శవాదిని. భజగోవిందం లాగా కార్యవాదిని కాదు.

ముకుందరావు కనుక్కోలేకపోయినా రామదాసు మోసం పసికట్టి నేను దొంగ రాజానని ఋజువుచేశాడు. నేను ఎవరికీ చెప్పకుండా జారుకున్నాను. కాని భజగోవిందంగాడు మాత్రం నన్ను విడిచిపెట్టలేదు. నాచేత ఈసారి సర్వభక్షకస్వామి వేషం వేయించాడు. వాడు చెప్పినట్లు మోసాన్ని మోసంతోనే ఎదుర్కోవాలి.

ఈసారి మోసం పారింది. నా మహిమలు ఋజువుకావటానికి ఉపకరించిన నటన బాగా సహాయపడింది. రామలింగానికి నాలో భక్తి కుదిరింది. నన్ను తీసుకుపోయి ముకుందరావుగారింట పెట్టాడు. ఆ మానవుడిది అదో ప్రపంచం. కళ్ళఎదుట జరుగుతున్న విషయాలే గ్రహించలేదు.

అటునుంచి భజగోవిందం మరతిప్పుతుంటే ఉక్కిరి బిక్కిరి అయి రామలింగమూ, రామదాసూ, జమీందారు డబ్బుకోసం ఎగబడ్డారు. దొంగతనానికికూడా దిగారు. తరుణం కనిపెట్టి భజగోవిందం అందరికీ సన్యాసివేషాలు తగిలించివేశాడు.

రామదాసు కుళ్ళంతా ఒక్కసారి బయటపడింది. మా చేతిలో చిక్కిన రామదాసును మేము ఏంచేసినా అడ్డేవారు లేరు. కాని మేము తొందరపడలేదు. మనుష్యులను శిక్షించడంకంటె మనస్సును మార్చడం మంచిదిగదా! ఏమంటారు?

— సర్దార్ నాగరాజు.

—విజయా రిలీజ్.

విశాలాంధ్ర
సోమవారం 2—2—1959

అరబ్ జాతీయోద్యమం

అరబ్ జాతీయోద్యమం యీ దశలో సామ్రాజ్యవాదుల వలస విధానాలకు వ్యతిరేకంగా మహత్తర పోరాటం సాగించింది. ప్రపంచ ప్రజానీకాన్ని ఎంతగానో ఉత్సాహపరిచింది. అరబ్ జాతులను ఉప్రోతలూగించిన ఈజిప్ట్, ఇరాక్ జాతీయోద్యమాలు రెండూ సైనిక విప్లవరూపం ధరించినవే.

అయినా అవి పాకిస్తాన్, తాయిలాండులకు పోలిన సైనిక తిరుగుబాట్లుగా వు. ఈజిప్ట్ సిరియా తిరుగుబాట్లకు ఆ దేశాల్లోని స్వాతంత్ర్య విపాసగల ప్రజానీకమంతా అండగా నిలిచింది. అరబ్ దేశాల్లోని కమ్యూనిస్టులందరు ఆ సైనిక విప్లవాలను బలపరిచారు. అరబ్ జాతీయోద్యమం ఏ సామ్రాజ్యవాదశక్తిని దెబ్బతీసిందో ఆ సామ్రాజ్యవాదులకు వారి తాబేదారీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా గత పాతికసంవత్సరాలూ కమ్యూనిస్టులు నిర్విరామంగా పోరాడారు. అరబ్ దేశాలలో కమ్యూనిస్టులు సంఖ్యలో తక్కువ గానచ్చు. కాని ఆ జాతీయోద్యమంలో వారు చేసిన త్యాగాలు అంతు లేనివి.

కనుకనే ఇరాక్ ప్రభుత్వం, ~~అమెరికా~~ నూరీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆహోరాత్రులూ పోరాడిన కమ్యూనిస్టులతో చేతులు కలుపుతున్నది. అవిచ్ఛిన్నంగా జాతీయోద్యమశక్తిని సంఘటిత పరచుకొని ఆశించిన ఫలితాలను నెరవేర్చడంకొరకు పురోగమిస్తోంది. గతంలో నూరీ ప్రభుత్వంచే ఉరితీయబడిన కమ్యూనిస్టు నాయకులు ముగ్గురూ జాతీయ స్వాతంత్ర్యంకోసం పోరాడిన మహావీరులని పేర్కొన్నది.

కాగా నాజర్ తీసుకుంటున్న వైఖరి ఇందుకు భిన్నంగా వున్నది.

ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో రాజకీయ పార్టీలన్నింటినీ నాజర్ ప్రభుత్వం నిషేధించింది. గత నెలలోనే దాదాపు 500 మంది సరస కమ్యూనిస్టుల్ని నిర్బంధించింది. దేశంలో ముఖ్యంగా ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో భాగమైన సిరియాలో, ప్రజల్లో నానాటి తీవ్ర అసంతృప్తి పెరుగుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సిరియా వలెనే ఇరాక్ కూడా ఐక్య అరబ్ రిపబ్లిక్‌లో లీనమైపోవాలనే వాదనను ఇరాక్ ప్రజానీకం ఖండించి, త్రోసిపుచ్చింది. ఇవన్నీ యాదృచ్ఛిక ఘటనలు కావు.

ఇరు సామ్రాజ్యవాదాన్నీ అటు ప్రజాశక్తులనూ ధ్వంసం చేయడం ఏ సైనిక నియంతృత్వానికీ సాధ్యం గాదు. ఏ జాతీయశక్తులను ఆధారంచేసుకొని నాజర్ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించాడో ఆ జాతీయశక్తులకు ప్రాతినిధ్యత లేకుండా, ఆ ఉద్యమకోక్కెలను సంతృప్తి పరిచకుండా ఆయన సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కోవడం గ్రహించి ప్రతిఘటించడమూ అసాధ్యమే. జాతీయోద్యమ వెల్లువ ఉధృతంగా వున్న సమయంలో సిరియా ఐక్య రిపబ్లిక్‌లో చేరినా, కాలం గడిచినకొలదీ సిరియాలో అసంతృప్తి పెరుగుతున్నది.

తొలగిపోయిన పెత్తనానికి ఎలాగైనా పునఃప్రతిష్ఠ కలిగించాలని మరోవైపు సామ్రాజ్యవాదులు జోర్డాన్‌లో, లెబనాన్‌లో కుట్రలు చేస్తూనే వున్నారు. బాగ్దాద్ ఎగిరిపోయినా బాగ్దాద్ కూటమిని పశ్చిమాసియాకు పక్కలో బల్లెంలా, సామ్రాజ్యవాదులు తయారుచేస్తూనే వున్నారు.

ఐక్యంగా అరబ్ జాతీయోద్యమం సామ్రాజ్యవాదాన్ని ఎదిరించవలసిన సమయంలో నాజర్ కమ్యూనిస్టు వ్యతిరేక దాడి సాగించడం సామ్రాజ్యవాదులకు మాత్రమే సంతోషాన్ని కలిగిస్తుంది. కనుకనే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు కృశ్చేవ్ ఆ విధానాన్ని విమర్శించారు. అరబ్ జాతీయోద్యమానికి నెన్నుపోటు పొడిచిన వ్యక్తిగాదు ఈ విమర్శ చేసింది. అరబ్ జాతీయోద్యమానికీ, నాజర్‌కీ అన్ని కష్టదశల్లోనూ అండగానిలిచి, అరబ్ దేశాల విముక్తికి అవసరమైతే తన అపార శక్తిసంపద లన్నింటినీ ఒడ్డడానికి సిద్ధమైన సోవియట్ నాయకుడుగా ఆయన ఆవిమర్శ చేశారు.

సోవియట్ యూనియన్ ఆదుకొని అడ్డగించకపోతే ఈజిప్ట్ మళ్ళీ బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి ఎరఅయి వుండేది. అమెరికా టర్కీల ఒత్తిడికి సిరియా లొంగకతప్పేదిగాదు. ఇరాక్ విప్లవాన్ని వమ్ముచేయడానికి సన్నద్ధమై, లెబనాన్ జోర్డాన్‌లలో దిగిన సేనలు వెనక్కిగాదు ముందుకే సాగిపోయేవి. నాజర్ కమ్యూనిస్టు కాకపోయినా; అక్కడి జాతీయోద్యమాలకు కమ్యూనిస్టులే నాయకత్వంనహించకపోయినా, సోవియట్ యూనియన్ అరబ్ జాతులకు అండగా నిలిచింది; నిలుస్తుంది.

కాని కృశ్చేవ్ ఆ విమర్శ చేయడమే అంతర్గత స్వవహారాల్లో జోక్యం కలిగించుకోవడమని వ్యాఖ్యానిస్తే, సహజీవన సూత్రాలకు అది విరుద్ధమని వాదిస్తే, కేవలంపొరపాటవుతుంది. పండిత నెహ్రూ భారత దేశంలోని కమ్యూనిస్టులనే కాదు, మార్క్సిజాన్నీ కమ్యూనిజాన్నీ అనేకసార్లు విమర్శిస్తున్నారు. నాజర్ సూయజ్ కాలవను స్వాధీనం చేసుకున్న పద్ధతిని కూడా భారత ప్రధాన మంత్రి విమర్శించారు. సోవియట్ కమ్యూనిస్టు పార్టీని మార్క్సిస్టులు అనేకసార్లు ఖండించడం గమనిస్తూనే వున్నాం.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు సహృదయంతో చేసిన విమర్శనను అరబ్ జాతీయోద్యమం ఆనిధంగానే స్వీకరించాలి. ప్రజల కోర్కెలను తీర్చుతూ అంతర్గతంగా ప్రజాస్వామిక శక్తులను ఐక్యం చేయడంద్వారానే అరబ్ జాతీయోద్యమం సామ్రాజ్యవాద ప్రయోజనాన్ని తట్టుకోగలదని నాజర్ ప్రభుత్వం గమనించాలి.

దక్షిణాదిగల వ్యాయామ శిక్షణ కేంద్రాల పరిశీలకుల కేంద్రప్రభుత్వం మధ్యంతో ఒక కమిటీని నియమించింది.

సంవత్సరాదినాడు ఒక రైతు కుటుంబంతో

(సపచైనా వార్తాసంస్థ ప్రత్యేక విలేఖరి)

హైనాన్ రాష్ట్రానికి చెందిన ఆంకువా కౌంటీ 420,000 జనాభాకు నూతన సంవత్సరాదినాడు సెలవు దొరికింది. ఆ ప్రజా కమ్యూన్ వారికి ఉచితంగా మాంసం, కూరగాయలు మొదలైన వస్తువులను సరఫరా చేసింది.

"ల్యు" అనే రైతు కుటుంబీకులు నూతన సంవత్సరాది పండుగ సందర్భంలో వారి ఇంటికి ఆహ్వానించారు. మామూలు రోజుల్లో కమ్యూన్ సభ్యులకూ వారి పిల్లలకూ ఉచితంగా ఆహారాన్ని సరఫరాచేసే కమ్యూన్ రెస్టారెంట్లలోనే వారు భోజనం చేస్తుంటారు. కాని నూతన సంవత్సరాది పండుగనాడు ఇంట్లోనే వంట వండుకొన్నారు.

మాంసంలోనూ, కూరగాయలలోనూ ఛక్కని వంటకాలను తయారుచేశారు ల్యు దంపతులు. వారి ఆరుగురు బిడ్డలతోపాటు, కలిసి-నేను వెచ్చని "కాంగ్" పైన కూర్చొని భోజనం చేశాను. (కాంగ్ అనగా వెచ్చగా ఉండడానికి కింద మంటవేసే ఇటుకలతో కట్టిన పీఠం, ఉత్తర చైనా గ్రామాల్లో యిలా వుంటాయి) బయట తాపక్రమం సున్నాకంటే ఇంకా తక్కువగా వున్నా, ఇంట్లో మాత్రం వెచ్చగా వున్నది.

ల్యుచిన్ - త్సాయి 17 సంవత్సరాల కుమారుడు పంపుగకోసం పట్టణంనుంచి వచ్చాడు. ఆపిల్లవాడు, బోర్డింగ్ పాఠశాలలో చదువుకొంటున్నాడు. ల్యు చిన్ - త్సాయికి మూడు సంవత్సరాల వయస్సుగల కవల పిల్లలిద్దరున్నారు. ఇద్దరూ చాలా ఆరోగ్యంగా వున్నారు.

మేము భోజనం చేస్తున్నప్పుడు 46 సంవత్సరాల వయస్సువాడయిన "ల్యు" ఇలా అన్నాడు. "పూర్వపు రోజుల్లో పండుగలకు మేము మాంసాన్ని డబ్బాపెట్టి కొనుక్కొంటుండేవాళ్లం. కాని ఇప్పుడు కమ్యూన్ మాకు ఉచితంగా ఇస్తున్నది." గడచిన విషయాలను గుర్తుకు తెచ్చుకొంటూ అతడు ఇంకా ఇలా చెప్పసాగాడు. "విముక్తికి పూర్వం మా కుటుంబానికి ఒక మూ (ఎకరంలో ఆరో భాగం) భూమి మాత్రమే ఉండేది. కేవల పూట భోజనం యెట్లా లభిస్తుందా అని తాపత్రయంతో కాలంగడుపుతూ ఉండేవాళ్లం. కాని ఇప్పుడు నాకూ, నాభార్యకి ప్రతినెలా జీతనాలు లభిస్తున్నాయి. కమ్యూన్ మా కుటుంబానికంటికి ఉచితంగా ఆహారాన్ని ఇస్తున్నది. కుటుంబానికి భుక్తియేలా గడుస్తుందా అనేభయం ఇప్పుడులేదు."

కమ్యూన్ స్థాపింపబడిన తర్వాత అతని కుటుంబానికి కలిగిన మేలు ఏమిటంటే, "పిల్లలకు ఉచితంగా విద్య లభించడం". అతని పిల్లల్లో ఇద్దరిప్పుడు పాఠశాలల్లో చదువుకొంటున్నారు. ఇప్పుడు అతడు తన కుటుంబానికి ఖర్చు చేయవలసినదల్లా బట్టలకు మాత్రమే. కుటుంబానికి వైద్యంకోసం యేమయినా ఖర్చయితే, ఆ ఖర్చులను కమ్యూన్ భరిస్తుంది.

"కమ్యూన్ కల్పించిన మరొక సౌకర్యం బాలోద్యానవనాలు. మా చిన్న పిల్లలు ముగ్గురు బాలోద్యానవనాల్లో ఉచితంగా చదువుకొంటున్నారు" అంటూ "ల్యు"భార్య కూడా కొన్ని విషయాలను గురించిచెప్పింది. "పూర్వపు రోజుల్లో నేను పొలం పనికి పోయినప్పుడు పిల్లలను వెంట తీసుకొని పోతుండేదాన్ని. 1952 తర్వాత గ్రామంలో ఒక కేంద్ర పోషణాలయం నెలకొల్పబడింది. అప్పటినుంచీ నేను పిల్లల్ని అక్కడ వదిలి వెళుతుండేదాన్ని. కాని అందుకు డబ్బు చెల్లించవలసి వస్తుండేది".

ఉచితంగా ఆహారాన్ని సరఫరాచేసే రెస్టారెంట్ల స్థాపన వల్ల గూడా తమకు లాభం కలిగిందని ల్యు భార్య చెప్పింది. దీనివల్ల ఆమెకు వంటింట్లో యెప్పుడూ పడి ఉండాల్సిన బాధ తొలిగిపోయింది. పూర్వం యీ వంట పనులన్నీ చేసుకొంటూనే ఆమె పొలం పనికి గూడా పోవలసి వచ్చేది. "అందువల్ల నాకు చాలా కష్టంగా ఉంటుండేది. ఏ పని చేయడానికీ తీరిక ఉండేదికాదు" అన్నదామె. ల్యు భార్య ఇప్పుడు వయోజన పాఠశాలకు హాజరవుతున్నది. లాటిన్ వర్ణమాల నవలంబించి రూపొందింపబడిన చైనీస్ వర్ణమాలను నేర్చుకొంటున్నది. రాత్రిపూట బాలోద్యాన వనాలనుండి చిన్న పిల్లలను ఇంటికి తీసుకొనివస్తుంది.

ఆ గ్రామంలోనే ఉన్న ల్యు అన్న గూడా దాంపుపు వంటకాలతో పండగను చేసుకొన్నాడు. అతని భార్య పనిపోయింది. ఆరోగ్యకరంతులైన ఇరు ఓడ్కలున్నారు. "కమ్యూన్ యేర్పాటు చేసిన రెస్టారెంట్లు స్త్రీలకు విముక్తిని కలిగించడమేగాక వారాంటి భార్య లేనివాళ్ళకు గూడా చాలా అనుకూలంగా ఉంటున్నాయి" అన్నాడతడు. ఇప్పుడతను తనకూ, తన పిల్లలకోసం వంటచేసుకోనవసరం లేకుండా ఉన్నది. పెద్ద పిల్లలు ముగ్గురూ పాఠశాలల్లో చదువుకొంటున్నారు. చిన్న బిడ్డను బాలోద్యాన వనంలో వదులుతాడు. తల్లిదండ్రులు పగటిపూట పనులు చేసుకొంటున్నప్పుడు యీ బాలోద్యానవనాలు పిల్లల సంరక్షణ విషయం చూస్తుంటాయి.

958 లో చైనా స్త్రీలు సాధించిన మహత్తర విజయాలు

చైనాలో గత సంవత్సరం సోషలిస్టు నిర్మాణ కార్యక్రమం బ్రహ్మాండమైన వేగంతో ముందుకు పోవడంవల్లనూ, ప్రజా కమ్యూన్ల ఉద్యమ ఫలితంగానూ స్త్రీలకు ఇంటి చాకిరినుండి విముక్తి కలిగింది. వ్యావసాయక, పారిశ్రామిక, సాంస్కృతిక, విద్యా, వైద్య, తదితర రంగాల్లో చైనా స్త్రీలు ప్రముఖ పాత్రను వహించారు.

1958 లో పండింపబడిన సమృద్ధికరమైన పంటకు స్త్రీలందరూ - వృద్ధులు, మధ్యవయస్సువారు, యువతులు - శక్తికంచన లేకుండా సహాయపడ్డారు. గొర్రు, వరి, పత్తి మొదలైనవాటి సేద్యంలోనూ, పొలాలకు తెగుళ్లు రాకుండా కాపాడు పనిలోనూ, తదితర పనులలోనూ స్త్రీలు ప్రావీణ్యతను సంపాదించారు. ఇలాంటి పొలంపనులకు పూనుకొని, పురుషులు ఈ రంగంనుండి ఇతర రంగాల్లోకి వెళ్ళడానికి వీళ్ళను కల్పించారు.

కాలవలు తవ్వడం పనిలోనూ, పొలాలలో నాట్లను చక్కగా చేయడం పనిలోనూ, భూమిని సారవంతం చేయడం పనిలోనుగూడా వారు ప్రముఖపాత్రను వహించారు. వ్యవసాయానికి నీటి వనరులను కల్పించడానికి జరిగినకృషిలో 7 కోట్ల 30 లక్షలుమంది స్త్రీలుపాల్గొన్నట్లు 24 రాష్ట్రాలనుంచి వచ్చిన సంఖ్యా వివరాలు తెలియజేస్తున్నాయి. హోనాన్ రాష్ట్రంలో జరిగిన నీటివనరుల నిర్మాణం పనిలో మూడింట ఒకభాగాన్ని స్త్రీలే పూర్తి చేసారు. 880,000 రిజర్వాయర్లను, చెరువులను, కాల్వలను, నిర్మించారు.

గత సంవత్సరం చైనా స్త్రీలు వ్యవసాయపు పనులలో ప్రావీణ్యతను సంపాదించి, కొన్ని ప్రయోగ క్షేత్రాలలో బ్రహ్మాండమైన పంటను పండించారు. దాదాపు 13,000,000 మంది స్త్రీలుఇలాంటిపనులలోపాల్గొన్నారు. హునాన్‌లోని స్త్రీలలో నూటికి 36 మంది 121,000 హెక్టార్ల విస్తీర్ణంగల ప్రయోగ క్షేత్రాల్లో సేద్యం చేశారు. 2,000,000 మంది స్త్రీలు ఎక్కువ పంటను పండించడంలో ప్రవీణులుగా పేరు పొందారు.

చెపలుపట్టే పరిశ్రమలో గూడా స్త్రీలు ముందడుగు వేశారు. స్త్రీలు యీ పరిశ్రమలో పాల్గొనకూడదనే ఫ్యూడల్ సంప్రదాయానికి స్వస్తి చెప్పబడింది. స్త్రీలు దళాలుగా యేర్పడి, మత్స్య పరిశ్రమలో పాల్గొన్నారు. చేపలను పట్టడానికి వినియోగింపబడే సౌకర్యాలపై సాంకేతిక పనులను స్త్రీలే నిర్వహిస్తున్నారు. ఈరంగంలో గూడా స్త్రీలు ప్రవీణుల విభాగాన్ని పొందారు.

అడవులను పెంచడం పనిలో 67,0,00,000 మంది స్త్రీలు పాల్గొన్నారు. అంటే ఈ పనిలో పాల్గొన్న జనాభా మొత్తంలో కనీసం 50 శాతం అన్నమాట.

1958లో ప్రజాకమ్యూన్ల ఉద్యమం అత్యున్నత స్థాయిని అందుకున్న రోజుల్లో ప్రజా కమ్యూన్లచే స్థాపించబడిన రెస్టారెంట్లలో పనిచేయడానికి స్త్రీలు సేవాసంఖ్యల్లో బయలుదేరారు. శిశు పోషణాలయాలు, బాలోద్యాన వనాలు గుడ్డలు కుట్టే కర్మాగారాలు, ప్రసూతి కేంద్రాలు మొదలైనవాటిలో స్త్రీలు అధికసంఖ్యల్లో పనిచేస్తున్నారు. మధ్య రాష్ట్రంలోని రెస్టారెంట్లు, శిశు పోషణాలయాలు, ప్రసూతి కేంద్రాలు మొదలైనవాటిలో పనిచేస్తున్న 7,90,000 మంది స్త్రీలలో ఐదింట రెండు వంతుల మంది "ఆదర్శ కృషికారులు" బిరుదును పొందారు.

అన్‌హ్వీలోని వంటలుచేసే ఒక స్త్రీ పిండి మరలలోని ఉద్యోగిలో కొన్నివందలు ప్రవేశపెట్టింది. ఆ పద్ధతుల మూలంగా ఉత్పత్తి బాగా పెరుగుతుంది.

హోనాన్, క్వింఘా రాష్ట్రాలతో పాటు ఏడురాష్ట్రాలలో స్త్రీలు "మార్టి ఎనిమిది" ఉక్కు ఫర్నేసులు అన్న పేరుతో అనేక ఫర్నేసులనుకట్టించారు. ఇనుము, ఉక్కు ఉత్పత్తిలో గూడా చురుకుగా పాల్గొన్నారు. ఈ విధంగా స్త్రీలు నిర్మించిన కొన్ని ఫర్నేసులలో 5 నుండి 30 టన్నుల ఉక్కు ఇనుము తయారవుతున్నది.

వ్యాపారం, విద్య, సంస్కృతి, విజ్ఞానశాస్త్రం, కళలు మొదలైన ఇతరరంగాల్లోగూడా స్త్రీలు అగ్రగణ్యంగా కృషిచేశారు. కమ్యూనిస్టుపార్టీ నాయకత్వంలో ఈ సంవత్సరం ఇంతకంటే ఘనమైన విజయాలను సాధించడానికి చైనా స్త్రీలు సంసిద్ధమవుతున్నారు. (సపచైనా వార్తాసంస్థ)

చైనా చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధి

చైనా దేశపు రాష్ట్రాలు స్వపరిపాలక మండలాలన్నింటిలోను సినిమా స్టుడియోలు నిర్మించబడుతున్నాయి. 1957 వ సంవత్సరంలో పెకింగ్, షాంఘై, చాంగ్‌చున్ నగరాలలో మాత్రమే సినిమాస్టుడియోలు ఉంటుండేవి. ఇప్పుడు ప్రధానమైన నగరాలన్నింటిలోను సినిమాహాళ్లు నిర్మింపబడ్డాయి. 1958 లో అంతకు పూర్వపు సంవత్సరం కంటే రెండంతలు ఎక్కువగా కథా చలన చిత్రాలు నిర్మింపబడ్డాయి. వందకు పైగా ఉన్నదాసంఖ్య. డాక్యుమెంటరీ చిత్రాలు, వార్తా చిత్రాలు, వైజ్ఞానిక చిత్రాల సంఖ్య గూడా బాగా పెరిగింది.

రాబోయే అక్టోబరు మొదటి తేదీన జరుగనున్న చైనా ప్రజారిపబ్లిక్ దశమ వార్షిక సందర్భానికి తమ ప్రస్తుతవ్యక్తంచేసే ఒక ఉత్తమమైన చలన చిత్రాన్ని తయారుచేయడానికి ఈమధ్య సినిమా పరిశ్రమలో పనిచేసేవారు నిర్ణయించుకొన్నారు.

చలనచిత్రాలకు సినేరియోలను వ్రాయడానికి ఒక పెద్ద ఉద్యమం ప్రారంభమయింది. ఈ ఉద్యమంలో ఈవృత్తిలోనున్న వారేగాక కార్మికులు, కర్షకులు, సైనికులు, విద్యార్థులు, పాలుగుమాస్తాలు, ప్రభుత్వోద్యోగులు గృహిణులు గూడా పాల్గొంటున్నారు.

సినిమా పరిశ్రమకు చెందినవారిలో చాలా మంది ప్రత్యక్షానుభవాలను పొందడానికి కార్మిక కర్షకులమధ్య జీవితాన్ని గడపడానికి వెళ్ళారు. సినిమా పరిశ్రమలోని ప్రబీణులకూ, ప్రజలకూ మధ్య గట్టి సంబంధాలు నెలకొల్పబడుతున్నాయి. ప్రబీణులు కథలను తయారుచేసి, ప్రజలతో చర్చలను జరుపుతారు. చర్చల అనంతరమే ఆ కథకు అంతిమరూపం ఇవ్వబడుతుంది. ఉదాహరణకు, పెకింగ్ ఫిలిమ్ స్టూడియోవారు రైల్వే కార్మికుల జీవితానికి సంబంధించిన ఒక చలన చిత్రాన్ని తయారు చేస్తున్నారు. ఆ సందర్భంలో వారు చాంగ్‌షింటియన్ రైల్వే కార్మికుల సంపూర్ణ సహాయాన్ని పొందుతున్నారు. ఔత్సాహికులు సేకులు చలనచిత్రాలకు కథలను వ్రాస్తున్నారు.

చలనచిత్రాల నిర్మాణంసందర్భంలో ప్రతి రాష్ట్రం పథకాలను తయారుచేసుకొంటున్నది. అన్‌హ్వీ రాష్ట్రం 150 సినేరియోలను తయారుచేస్తున్నది. వీటిలోని ఉత్తమమైనవాటిని ఎంచుకొని స్థానికంగానూ, ఇతర స్టూడియోల సహకారంతోనూ చలనచిత్రాలు తయారు చేయబడుతాయి. షాంఘై అప్పుడే 29 సినేరియోలను తయారు చేసింది.

చారిత్రక సంఘటనలు; ప్రస్తుత దైనందిన జీవితం, విముక్తి యుద్ధం, ప్రజా కమ్యూన్లు, అల్ప సంఖ్యాకుల వారు ఆదిమవాస స్థితినుండి సోషలిస్టు జీవన విధానానికి మారడము - ఇలాంటి వెన్నెన్నో చలనచిత్రాలకు కథా వస్తువులుగా స్వీకరింపబడుతున్నాయి.

ఈ సంవత్సరం కార్మిక, కర్షకులు యొక్కువ సంఖ్యలో నటులుగా యీ రంగంలోకి వస్తారని ఫిలిమ్ బ్యూరో వారు తెలియజేస్తున్నారు.

1958 లో 60 కి పైగా దేశాలు చైనానుండి చలన చిత్రాలను కొనుక్కొన్నాయి. ఈ సంవత్సరం 300 కోట్ల మంది ప్రేక్షకులు సినిమాలను చూశారు. అనగా 1957 లో కంటే 1,000 మిలియన్ల మంది అధికంగా చూశారన్నమాట. ప్రజా కమ్యూన్లలో అనేకం స్వంత సినిమా ప్రొజెక్టర్లను యేర్పాటు చేసుకొన్నాయి.

అనేక రాష్ట్రాలు నిర్మింపబడుతోయే చలన చిత్రాలకు అవసరమైన ఫిలిమును ఉత్పత్తి చేసుకోడానికి సంసిద్ధమవుతున్నాయి. త్వరలోనే ఫోటో పదార్థాలను ఉత్పత్తిచేసే ఆధునిక యంత్రాగారం ఒకటి షాంఘైటింగ్‌లో నిర్మింపబడుతున్నది. ఇక్కడ సంవత్సరానికి 80 కోట్ల మీటర్ల ఫిలిమ్ ఉత్పత్తి చేయబడుతుంది.

చైనా దేశం త్వరలోనే తనకు అవసరమయ్యే సినిమా పరికరాలన్నింటినీ ఉత్పత్తి చేసుకొంటుంది.

(సపచైనా వార్తాసంస్థ)

స్టేట్ బ్యాంకు ఉద్యోగుల 'నిరసనవారం'

హైద్రాబాద్, జనవరి 31

హైద్రాబాద్‌లోని స్టేట్ బ్యాంకు బ్రాంచీలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులు ఫిబ్రవరి 2 వ తేదీనుంచి "నిరసన వారం" జరపబోతున్నారు.

ఫిబ్రవరి 7 వ తేదీన స్టేట్ బ్యాంకు ఉద్యోగుల సంఘ సర్వసభ్య సమావేశం జరుగుతుంది.

ఫిబ్రవరి 9, 10, 11 తేదీలలో ఆంధ్ర ఉద్యోగులు నిరాహారదీక్ష ప్రారంభిస్తారు. ఫిబ్రవరి 16 వ తేదీన నిరసనసమ్మె జరుపుతారు.

స్టేట్ బ్యాంకు ఉద్యోగుల కోర్కెల సాధనకు ఈ కార్యక్రమం రూపొందించారు.

నగరం పంచదార ఫ్యాక్టరీ కార్మికుల పాక్షిక విజయం

ఇంటర్వ్యూ వచ్చి, తిరస్కరించబడ్డ కార్మికుల్లో 30 మందికి పని కల్పిస్తామని మేనేజరు హామీ

రేపల్లె, జనవరి 30

రేపల్లెతాలూకా నగరం పంచదార ఫ్యాక్టరీలో గతసంవత్సరం సీజనులో పనిచేసి యీ సంవత్సరం పనుల్లో చేర్చుకోడానికి మేనేజమెంటు తిరస్కరించిన 120 మంది కార్మికుల తరఫున మేనేజిమెంటు వారితో మాట్లాడడానికి ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ మండే పిచ్చయ్య, ఉప్పలరంగారావు, తాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ ముత్తురెడ్డి శ్రీరాములు గార్లు రాయబారం వెళ్ళారు. ఈ రాయబారంలో కార్మికులుకూడ పాల్గొన్నారు.

పంచదార ఫ్యాక్టరీ మేనేజరు శ్రీ దాసుగారినికలసికొని ఇంటర్వ్యూకి పంపిన కార్మికు లందరిని వెంటనే పనుల్లోకి తీసికోవాలని, యు. పి. నుండి తెచ్చిన 80 మంది కార్మికుల స్థానంలో స్థానికంగావుండి ఫ్యాక్టరీ నిర్మాణంలో గత సంవత్సరం సీజనులో పనిచేసిన కార్మికుల్ని ఉద్యోగాల్లోకి తీసికోవాలని వివరించారు. కార్మిక ప్రతినిధులు చెప్పిన విషయాలు మేనేజరు సావధానంగా విన్నారు.

ఇంటర్వ్యూ పంపి, యిప్పటివరకు చేర్చుకోడానికి తిరస్కరించబడ్డ ముప్పదిమంది కార్మికులను ఫ్యాక్టరీలో చెరుకు వేయగానే చేర్చుకుంటానని, భవిష్యత్తులో వీలైనా బాగీలు వీర్పడితేసీజనులో పనిచేసిన స్థానిక కార్మికులకు చేర్చుకోవటంలో ప్రాధాన్యమిస్తానని చెప్పారు. యు. పి. కార్మికుల విషయంలో ఆయన ఇచ్చిన సమాధానం రాయబారవర్గంవారికి సంతృప్తి కలిగించలేదు.

తరువాత రాయబారంలో పాల్గొన్న కార్మికుల సమావేశంలో యూనియన్ అధ్యక్షులు శ్రీ మండే పిచ్చయ్య మేనేజరుతో జరిపిన రాయబారాల విశేషాలు వివరించారు. యు. పి. కార్మికులను ఫ్యాక్టరీనుండి తొలగించి స్థానిక కార్మికులకు అవకాశం కల్పించేందుకు లేబరు ఆఫీసరుతో మాట్లాడిన పిదప ఫ్యాక్టరీత్యా పోట్లాడి కార్మిక హక్కులను రక్షించడానికి యూనియన్ గట్టిగా కృషి చేస్తుందని, కార్మికులంతా ఐక్యంగానిలబడి తమ హక్కుల రక్షణకు యూనియన్‌లో చేరాలని విజ్ఞప్తి చేశారు.

"1958 భారతదేశం" ప్రదర్శన సమాప్తి

న్యూఢిల్లీ, జనవరి 31

గత అక్టోబర్ మాసంలో "1958 సంవత్సరంలో భారతదేశం" అన్న ప్రదర్శన ప్రారంభమైన నాటినుండి 30 లక్షల మంది ప్రజలు ఆ ప్రదర్శనను సందర్శించారు. నేటితో ప్రదర్శన ముగిసింది.

నేడుప్రదర్శన ముగియడానికి ముందు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్న కొంతమంది ప్రత్యేక వ్యక్తులకు బహుమతులు, మెడల్సును బహూకరించారు.

ఇప్పుడు ప్రదర్శన జరిగిన ప్రదేశంలోనే భారతదేశ ఆర్థికాభివృద్ధిని సూచించే శాశ్వత ప్రదర్శనాన్నొకదాన్ని నెలకొల్పడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

1958 ప్రదర్శనను ఏర్పాటు చేయడంలో అహర్నిశలు పాటుపడ్డ నిర్వాహకులకు, కార్మికులకు రాష్ట్రపతి అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ పరిశ్రమల్లో వేతనాలు, పనిభారం

కేరళ ప్రభుత్వ శాస్త్రీయ దృక్పథం

కాలికట్, జనవరి 31

రాష్ట్రంలోని ఫ్యాక్టరీల నిర్వహణ, కార్మికుల వేతన విధానానికి సంబంధించినంతవరకు ప్రభుత్వ పరిశ్రమల్లో వేతనాలు, పనిభారం విషయమై కేరళ ప్రభుత్వం శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తోందని కేరళ పరిశ్రమల మంత్రి శ్రీ కె. పి. గోపాలన్ నేడిక్కడ అన్నారు.

కాలికట్ జిల్లాలోని పారిశ్రామిక నేతల సమావేశంలో మాట్లాడుతూ శ్రీ గోపాలన్ పై విధంగా చెప్పారు. ఇలాంటి సమావేశాలనే రాష్ట్ర ప్రభుత్వం త్రిచూర్, పాల్ఘాట్, కన్నూర్ జిల్లాలలో కూడ ఏర్పాటు చేసింది. ప్రస్తుతమున్న పరిశ్రమల పని నిర్వహణ, నూతన పరిశ్రమల స్థాపనవాటికాబట్టి గూర్చి ఈ సమావేశాల్లో చర్చించడం జరిగింది.

రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే లేక పరిశ్రమలను విరివిగా నెలకొల్పడం అవసరమన్నారు. వీటిని సహకార ప్రాతిపదికమీద నెలకొల్పడానికి చాలా అవకాశాలున్నాయన్నారు.

శాంతియుత ప్రయోజనాలకు అణుసాధన ప్రేలుళ్లు

అమెరికా ప్రతిపాదన

జెనీవా, జనవరి 31

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలను గురించి సోవియట్, అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జెనీవాలో జరుగుతూన్న సమావేశంలో అమెరికా ప్రతినిధివర్గం నిస్సశాంతియుత ప్రయోజనాల కోసం అణుసాధనాల ప్రేలుళ్ళను గురించి ఒక ముసాయిదా ప్రతిపాదనను సమర్పించింది. ఈ ప్రతిపాదనను బ్రిటిష్ ప్రతినిధివర్గంకూడా బలపరుస్తూంది.

దీనిప్రకారం ఇలాంటి ప్రేలుళ్ళన్నీ అంతర్జాతీయ అజమాయిషీ సంఘం ఆధ్వర్యాన్నే జరగవలసి ఉంటుంది. ఇందువల్ల ఏ పక్షానికిగాని చేకూరగల సైనిక ప్రయోజనా లేవీ ఉండవని ప్రతిపాదకుల వాదన.

ఈ ప్రతిపాదనను శ్రద్ధగా పరిశీలిస్తామని సోవియట్ ప్రతినిధి తెలిపాడు.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలను గురించి ఈ మూడు అగ్రరాజ్యాల మధ్య జెనీవాలో అక్టోబరు నెలాఖరు నుండి చర్చలు జరుగుతూన్న విషయం పాఠకులకు తెలిసినదే.

ఆల్జీరియాపై డిగోల్ ప్రసంగం

పారిస్, జనవరి 31

"గౌరవప్రదరుయిన మరతుల్లపై ఆల్జీరియా యుద్ధ విరమణకు ప్రయత్నించాలని ఫ్రెంచి రిపబ్లిక్ అధ్యక్షుడు జనరల్ డిగోల్ ఈవేళ ఒక టెలివిజన్ ప్రసారంలో ప్రసంగిస్తూ అన్నారు. ఆల్జీరియా యుద్ధం ఎందుకూ పనికిరానిదనీ, ఆల్జీరియా జాతీయవాదుల పక్షాలు శాంతిస్థాపకూ అభివృద్ధికీ ప్రతిబంధకమనీ, ఆయన వ్యాఖ్యానించారు.

ఆల్జీరియాలో ఫ్రెంచి బలాలపై జాతీయవాదుల దెబ్బలు ఇటీవల మరింత తీవ్రమయాయని ఫ్రాన్స్‌లో చెప్పుకుంటున్నారు.

చైనాలో వ్యాధి నివారణ ఉద్యమం

పెకింగ్, జనవరి 31

వ్యాధి కారణాలను తగ్గించడానికీ, వ్యాధులను నివారించడానికీ ఈ సంవత్సరంలో చైనాకమ్యూనిస్టుపార్టీ, ప్రభుత్వమూ, దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని తలపెట్టాయి. ఈ ఉద్యమ సందర్భంలో ఇళ్

'శ్రీకాకుళం జిల్లాలో మరో కళాశాలను స్థాపించాలి'

జిల్లా యువజన కార్యకర్తలసభ విజ్ఞప్తి

కాశీబుగ్గ, జనవరి 30

శ్రీకాకుళంజిల్లాలో మరొక కళాశాల స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా యువజన కార్యకర్తల సమావేశంలో తీర్మానించారు.

ఈసభ కాశీబుగ్గ సినిమాహాలులో జనవరి 26 వ తేదీన జరిగింది. సభకు జిల్లాలోగల అన్ని తాలూకాలనుండి 123 మంది ప్రతినిధులు, 70 మందికి పైగా ప్రేక్షకులు హాజరయ్యారు.

శ్రీ కోట్ని గురుమూర్తి (పంచాయితీ అధ్యక్షులు శ్రీ కాశీబుగ్గ), ఏనుగు తలమాలి నాయుడు (పాలకొండ), శ్రీ జి. నాగభూషణరావు (గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్-శ్రీకాకుళం) గార్లను అధ్యక్షవర్గంగా ఎన్నుకున్నారు సౌహార్దసంఘంగా శ్రీ డి. బాలకృష్ణ చౌదరి, శ్రీ బి. ఎస్. ప్రసాద్, శ్రీ డి. సూర్యనారాయణ గార్లను ఎన్నుకున్నారు.

సభకు ఆహ్వానితులుగా, సోహార్ద ప్రతినిధులుగా వచ్చిన శ్రీ రామలింగాచారి శ్రీ ధర్మవరపు క్రిష్ణమూర్తి మొదలైనవారు తమ సందేశాలను పంపారు.

తరువాత ప్రదేశ్ యువజన సమాఖ్య రిపోర్టును, జిల్లా పుష్కల పరిస్థితిపై రిపోర్టును జిల్లా ఆర్గనైజర్ శ్రీ డి. బాలకృష్ణ చౌదరిగారు ప్రవేశపెట్టారు.

ఏప్రిల్‌లో జిల్లా యువజన మహాసభలు, పుష్పవాలు జరిపించాలని, యీ లోగా తాలూకా సదస్సులు, పుష్పవాలు పూర్తిచేయాలని తీర్మానించారు.

22 లక్షలు జనాభాగల శ్రీకాకుళం జిల్లాకు అనేక హైస్కూళ్ళు వున్నా ఒకే ఒక కాలేజీవుంది. ఈ జిల్లాలో కనీసం మరొక కాలేజీని పార్వతీపురంలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే తగిన చర్య తీసుకోవాలని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

ఏజెన్సీ ప్రాంతంలో విద్యాభివృద్ధి చాలా హీనదశలో వుంది. ఆప్రదేశంలో కనీసం ఒక స్కూలు అయినా స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ జిల్లాలో నౌపడా ఉప్పు పరిశ్రమ ముఖ్యమైనది. ఇచ్చట ఒక సోడా ఫ్యాక్టరీ పెట్టినట్లయితే పరిశ్రమ అభివృద్ధి అవుతుంది. ఈ ప్రదేశంలో నిరుద్యోగులైన యువకులకు వుద్యోగ పరిస్థితులు ఏర్పడతాయి. అందువల్ల ఇందుకు వెంటనే ప్రభుత్వం తగినచర్య తీసుకోవాలని కోరారు.

ఈ దిగువవారితో జిల్లాఆర్గనైజింగు కమిటీని ఎన్నుకున్నారు.

శ్రీయుతులు వరహగిరి ప్రసాదరావు (బొబ్బిలి), గిడ్డాపు నారాయణమూర్తి (సాలూరు), పి. యల్. నాయుడు (పార్వతీపురం), పి. సత్తిరాజు (పాలకొండ), పి. సూర్యారావు (శ్రీకాకుళం), గుర్రపు సత్యనారాయణ (ఆముదాలవలస), డి. బాలకృష్ణచౌదరి (టెక్కలి), కోట్ని గురుమూర్తి (కాశీబుగ్గ), ఎం. తులసిదాస్ (సోంపేట), పప్పల అప్పారావు (చీపురుపల్లి), అప్పలసూరి (నరసన్నపేట), శాంతయ్య (పాతపట్నం), చౌదరి తేజేశ్వరరావు (విద్యార్థి రంగం), శ్రీమతి ఎ. ఎస్. లక్ష్మి (మహిళా ప్రతినిధి), శ్రీ ఎం. సీతారాం (శ్రీకాకుళం).

ఈ కమిటీకి శ్రీ డి. బాలకృష్ణ చౌదరిగారు కన్వీనరుగా ఎన్నుకోబడ్డారు.

తరువాత బ్యాండు మేళాలతో, జెండాలతో, స్లోగన్లు నినాదాలతో పెద్ద వూరేగింపు జరిగింది. బహిరంగ సభకు శ్రీ కోట్ని గురుమూర్తిగారు అధ్యక్షతవహించారు. వివిధ పార్టీల ప్రతినిధులు వేదికపై ఆసీనులైనారు.

సభకు ముందు డిటేరేగింపు జరిగింది.

తాలూకా రైతు నాయకులు శ్రీ మార్పు పద్మనాభంగారు సభను ప్రారంభించారు.

తదుపరి శ్రీ బిన్నాల లక్ష్మీనారాయణ (కిసాన్ సమ్మేళన్), శ్రీ బెందాళం గవరయ్య (కమ్యూనిస్టు), శ్రీ నారకల సూర్యనారాయణ (కాంగ్రెస్), శ్రీ శ్రీరామచంద్రరాజు (కమ్యూనిస్టు) శ్రీ గానుగుల తరుణాచారి (తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి) గార్లు ప్రభుత్వం అక్రమంగా విధించిన అధిక శిస్తులు, శిస్తు బకాయిలు, నిర్బంధ జప్తులనుగూర్చి మాట్లాడారు. ఐక్య రైతుసంఘాన్ని నిర్మించుకొని ప్రభుత్వానికి గ్రామ గ్రామంనుండి మెమొరాండాలు పంపించాలని ఉద్బోధించారు.

తాలూకా రైతుసంఘానికి అధ్యక్షులుగా శ్రీ మజ్జి తులసీదాసుగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీ బి. యల్. నారాయణగారిని, కార్యదర్శిగా శ్రీ గానుగుల తరుణాచారిగారిని ఎన్నుకొన్నారు.

'సక్రమంగా ఎరువు అందించాలి'

దొడ్డిపట్ల సభ తీర్మానం

దొడ్డిపట్ల, జనవరి 28

రైతులకు ఎరువులు సక్రమంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరుతూ నర్సాపురం తాలూకా దొడ్డిపట్ల బహిరంగసభలో తీర్మానించారు.

కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈ సభ జరిగింది. సభకు 5 వేల మంది ప్రజలు హాజరయ్యారు. పార్లమెంటు సభ్యులు శ్రీ ఉద్దరాజు రామంగారు అధ్యక్షత వహించారు.

రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ సంకు అప్పారావుగారు మాట్లాడుతూ ప్రపంచంలో కమ్యూనిస్టు ఉద్యమం ఎలా ముందుకు వెళ్ళుతున్నదో వివరించారు. కేరళలో కమ్యూనిస్టు పరిపాలనకు, ఆంధ్రలో కాంగ్రెస్ పాలనకుగల తేడాలను సోదాహరణంగా తెలియజేశారు.

తర్వాత శ్రీ సెక్కలపూడి రామారావుగారు, సానిక కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ బోణం గోపాలస్వామిగారి మృతికి సంతాపం, వారి కుటుంబానికి సానుభూతి తెలియచేశారు. ప్రజలంతా కమ్యూనిస్టుపార్టీకి విరాళాలు ఇచ్చి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

తర్వాత తాలూకాపార్టీ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణగారు ఈ క్రింది తీర్మానాలు ప్రవేశపెట్టగా సభవారు ఆమోదించారు.

"ప్రజాశాంతిసంఘమూచనలప్రకారం భూసంస్కరణలబిల్లు సవరించి వెంటనే అమలు జరపాలి.

"మన తాలూకాకు లంకలకోడేరు మార్కెటింగ్ సొసైటీద్వారా ఎరువులు సప్లయి చేస్తున్నది. ప్రభుత్వ అవకతవకల విధానంవల్ల, ఈ సొసైటీ అక్రమ విధానంవల్ల నేడు రైతులకు ఎరువులు సక్రమంగా అందడంలేదు.

"సొసైటీద్వారా అమ్మాల్సిన ఎరువులు ఈనాడు మార్కెటులో బ్లాక్ మార్కెటు రేటుకి అమ్మబడుతున్నాయి. రు 40 లు అమ్మే అమోనియా బ్లాక్‌మార్కెటులో రు 70 లు అమ్ముతున్నది. ఈ ధరలకు కొనలేక రైతులు సరమతమవుతున్నారు. ప్రభుత్వం వెంటనే రైతాంగానికి సక్రమంగా సప్లయి అయ్యేటట్లు తగు చర్యలు తీసుకోవలసిందిగానూ, గ్రామాల్లోని కో-ఆపరేటివ్ సొసైటీలు, తదితర ప్రజాసంస్థలద్వారా రైతాంగానికి అందించేటట్లు చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము."

ఉపన్యాసాల అనంతరం పాలకొల్లు బాలికల దళంవారు "పూర్ణమ్మ కథ, ఉర్తిగోగ్రహణం" అను బుర్రకథలు చెప్పారు.

రైతుసంఘానికి విరాళం

విజయవాడ, జనవరి 30

విజయవాడ తాలూకా రైతుసంఘ నిధి సేకరణకై రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ చలపాని వాసుదేవరావుగారు, తాలూకా రైతుసంఘ కార్యదర్శి శ్రీ కళ్లం నూకారెడ్డిగారు ఈనెల 26వ తేదీన గరికపర్రు గ్రామంవెళ్లారు. స్థానిక రైతు కార్యకర్తలతో కలిసి సు 156 లు విరాళాలు వసూలుచేయగా అప్పటికప్పుడే రు 144 వసూలైంది.

పార్టీ విభేదాలు లేకుండా రైతులంతా రైతుసంఘాల పాత్రను గుర్తించి విరాళాలు యివ్వటంలో చాలా ఉత్సాహాన్ని కనపరచారు.

మెట్ట, పల్లం భూములపై అధిక శిస్తులు

రద్దుచేయాలని హరిపురం సభ అభ్యర్థన

హరిపురం, జనవరి 28

సోంపేటతాలూకాలో మెట్ట, పల్లం భూములపై విధించిన అధిక శిస్తులు రద్దుచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ సోంపేట తాలూకా హరిపురంలో ఇటీవల జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

సభకు సుమారు 500 మంది హాజరైనారు. శ్రీ మజ్జి తులసీదాసుగారు అధ్యక్షతవహించారు. వివిధ పార్టీల ప్రతినిధులు వేదికపై ఆసీనులైనారు.

సభకు ముందు డిటేరేగింపు జరిగింది.

తాలూకా రైతు నాయకులు శ్రీ మార్పు పద్మనాభంగారు సభను ప్రారంభించారు.

తదుపరి శ్రీ బిన్నాల లక్ష్మీనారాయణ (కిసాన్ సమ్మేళన్), శ్రీ బెందాళం గవరయ్య (కమ్యూనిస్టు), శ్రీ నారకల సూర్యనారాయణ (కాంగ్రెస్), శ్రీ శ్రీరామచంద్రరాజు (కమ్యూనిస్టు) శ్రీ గానుగుల తరుణాచారి (తాలూకా కమ్యూనిస్టుసమితి కార్యదర్శి) గార్లు ప్రభుత్వం అక్రమంగా విధించిన అధిక శిస్తులు, శిస్తు బకాయిలు, నిర్బంధ జప్తులనుగూర్చి మాట్లాడారు. ఐక్య రైతుసంఘాన్ని నిర్మించుకొని ప్రభుత్వానికి గ్రామ గ్రామంనుండి మెమొరాండాలు పంపించాలని ఉద్బోధించారు.

తాలూకా రైతుసంఘానికి అధ్యక్షులుగా శ్రీ మజ్జి తులసీదాసుగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీ బి. యల్. నారాయణగారిని, కార్యదర్శిగా శ్రీ గానుగుల తరుణాచారిగారిని ఎన్నుకొన్నారు.

చిరిచింతలహత్యకేసులో 9 మంది అరెస్టు

చిరిచింతల, జనవరి 30

గుడివాడతాలూకా చిరిచింతల హత్య సందర్భంలో నిందితులను 9 మందిని అరెస్టు చేశారు. ఇంకా ముగ్గురు నిందితులు పరారీలో వున్నట్లు తెలుస్తున్నది.

హత్యజరిగిననాటినుండి గ్రామంలో పోలీసుక్యాంపు పెట్టారు.

సభలు-సమావేశాలు

గుంటూరుజిల్లా ప్రాథమికోపాధ్యాయ సంఘానికి అనుబంధంచబడ్డ తాలూకా సంఘాల కార్యవర్గ ఆహ్వానితుల సమావేశాలు ఈ క్రింది విధంగా జరుగుతాయి.

సత్తెనపల్లి ఫిబ్రవరి 7, పల్నాడు ఫిబ్రవరి 8, రేపల్లె ఫిబ్రవరి 8.

♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్ రజకసంఘ కార్యవర్గ సమావేశం విజయనాడ ఏలూరు రోడ్డులోగల (విజయా టాకీసు సమీపంలో) సంఘ కార్యాలయంలో ఫిబ్రవరి 15 వ తేదీన ఉదయం 8 గంటల నుండి జరుగుతుంది.

♦ ♦ ♦

పశ్చిమగోదావరిజిల్లా తణుకు తాలూకా కమ్యూనిస్టుసమితి సమావేశం ఫిబ్రవరి 7, 8 తేదీలలో ఆలమూరులో జరుగుతుంది. సభ్యులందరూ 12 గంటలకు హాజరుకావాలి. కార్య నిర్వాహక వర్గ సమావేశం 6 వ తేదీ రాత్రి ఆలమూరులోనే జరుగుతుంది. సభ్యులు 8 గంటలలోగా రావాలి.

♦ ♦ ♦

బాపట్లతాలూకాకమ్యూనిస్టుకౌన్సిల్ సమావేశం ఫిబ్రవరి 6 వ తేదీ ఉదయం 8 గంటలనుండి సాయంత్రం వరకు వాచావరంలో జరుగుతుంది. తాలూకా కార్యవర్గ సమావేశం మాచవరం గ్రామంలోనే ఫిబ్రవరి 5 నుండి జరుగుతుంది.

♦ ♦ ♦

సంగంజాగర్లమూడిలో ఫిబ్రవరి 20 వ తేదీ నుండి కీ. శే. డాక్టర్ కె. వి. కృష్ణారావుగారి జ్ఞాపకార్థం శ్రీ సర్వజనపుస్తకభాండాగారయూజమాన్యాన పెడుగుడు పోటీలు జరుపబడతాయి. పోటీలలో పాల్గొనదలచినవారు తమ దరఖాస్తులను ఫిబ్రవరి 15 వ తేదీకి గ్రంథాలయ కార్యదర్శికి చేరేటట్లు పంపాలి.

♦ ♦ ♦

నర్సరావుపేట తాలూకా గవర్నమెంటు న్యాప్తతరగతి ఉద్యోగుల సంఘ చతుర్థ వార్షికోత్సవం ఫిబ్రవరి 15 వ తేదీన నర్సరావుపేటలో జరుగుతుంది.

రేడియో

మంగళవారం, ఫిబ్రవరి 3

విజయవాడ

ఉదయము : 6-30 సుప్రభాతము; 6-40 భక్తిరంజని; 7-0 (తె. వా); 7-15 గాత్ర సంగీతము; 7-45 సంగీత శిక్షణ; మధ్యాహ్నము : 12-30 గాత్ర సంగీతము; 1-0 (హైద్రాబాదునుండి రిలే); 1-30 ఎస్. సి. వసంతకోకిల; 3-0 మా॥ పా॥ విద్యార్థులకు - హిందీ పాఠము - ఆర్. నరసింహమూర్తి; 3-30 శ్రోతలుకోరిన పాటలు; 3-45 ఉ॥ పా॥ విద్యార్థులకు (హైద్రాబాద్ నుండి రిలే); సాయంత్రము : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు; 7-30 సాహిత్యనందిని; 8-0 ఎం. గోపాలాచారి; 8-30 లలిత సంగీతము; 9-15 పదాలు; 10-0 ఎమ్. గోపాలాచారి; 10-30 సమాప్తి.

హైదరాబాద్-బి

ఉదయం : 6-30 సుప్రభాత్; మధ్యాహ్నం : 12-30 హైద్రాబాద్ ఎ వలె; 2-10 శాస్త్రీయ సంగీత్; 2-20 వీణ; 2-50 వాద్య సంగీతము; సాయంత్రం : 6-0 స్థానిక ప్రకటనలు; 6-15 గ్రామస్థులకు; 7-0 (తె. వా); 7-15 గ్రామస్థులకు, 7-30 సాహిత్యనందిని - స్వీయకవిత (విజయవాడనుండి రిలే); 7-45 లయ చిత్రం; 9-15 పురందరదాస్ కీర్తనలు; 9-50 నాటిక (శబ్దం); 10-30 సమాప్తి.

తుంగభద్ర ఆయకట్టు అభివృద్ధికి ప్రభుత్వ కర్తవ్యాలు

అభివృద్ధిపన్ను వేయకూడదనీ, నీటితీర్వా తగ్గించాలనీ దిగువకాల్వ మహాసభ అభ్యర్థన

గూళ్యం, జనవరి 30

తుంగభద్ర దిగువకాల్వ ఆయకట్టుక్రింద పెద్ద భూఖండాలు కలిగిన భూస్వాములు తమ భూములను వెంటనే సాగులోనికితీసుకొని రానియెడల వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదరైతుల కివ్వాలనీ, తుంగభద్ర ఆయకట్టు భూములపై అభివృద్ధి పన్ను వేయకూడదనీ, నీటితీరువా రేట్లు తగ్గించి ఆయకట్టు అభివృద్ధికై రైతులకు విరివిగా అప్పులివ్వాలనీ, ఆలూరు తాలూకా దిగువకాల్వ రైతుమహాసభ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది.

తక్షణమే ఇరిగేషన్ వినియోగాధికారులు ప్రజాప్రతినిధులతో సంప్రదించి తాలూకా ఇరిగేషన్ మహాసభలు జరిపి విశాల ప్రాతిపదికపై సలహాసంఘాలు ఏర్పాటు చేయాలని కూడా మహాసభ సూచించింది.

ఆలూరు తాలూకా దిగువ కాలువ రైతుమహాసభ గూళ్యం గ్రామంలో ఈనెల 22 వ తేదీన తాలూకా రైతు సంఘ అధ్యక్షులు శ్రీ పురిమెట్ల వెంకట రామప్పగారి అధ్యక్షతన జరిగింది.

10 గ్రామాలనుండి 100 మంది ప్రతినిధులు హాజరైనారు. ప్రత్యేక ఆహ్వానితులుగా శ్రీయం. లక్ష్మీనారాయణ రెడ్డిగారు (శాసన సభ్యులు), కర్నూలుజిల్లా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ చంద్ర పుల్లారెడ్డి, ఆదోని కార్మిక నాయకుడు శ్రీ కె. ఆంజనేయులు సభకు వచ్చారు. ఉదయం 9 గంటలకు ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీశెట్టిమల్లప్ప గారు స్వాగతవచనాలు పలికారు. సభాధ్యక్షుని తొలిపలుకులలో తుంగభద్ర దిగువకాలువ సమస్యలను గూర్చి వివరించారు. తరువాత ప్రతినిధులు తమతమ గ్రామాలలోని పరిస్థితులను వారి అనుభవాలను వెల్లడిస్తూ ప్రసంగించారు. చర్చల అనంతరం మహాసభ ఇంకా క్రింతీర్మానాలు ఆమోదించింది.

కాలువల నిర్మాణం, మరమ్మతులు వగైరా కార్యక్రమములు కంట్రాక్టర్లకు కాక ఆయా స్థానిక రైతుకూలీ సంఘాలకు లేదా పంచాయితీలకు అప్పగించాలి.

ఆయకట్టు రైతులకు సరిపడ సహాయనిక ఎరువులను తెప్పించి వాటిని సకాలంలో అందించడానికి కోఆపరేటివు సొసైటీలకు, పంచాయితీలకు సరఫరా చెయ్యాలి. ఎరువుల ధరలపై కంట్రోలు పెట్టాలి. పచ్చిఆకు ఎరువులు, రైతులకుపంచడానికి విత్తనాలు, నీరు సప్లయి చేయాలి. ఫారెస్టునుండి పచ్చిఆకు ఎట్టిఅడ్డంకులు లేకుండా తెచ్చుకోనివ్వాలి.

ఈ ప్రాంతంలో యే విత్తనాలవల్ల హెచ్చుపంట పండించవచ్చునో వ్యవసాయ శాఖాధికారులు ప్రచారం చేయాలి. అట్టి విత్తనాలను రైతులకు తక్కువధరలకు సప్లయిచేయాలి.

ఎరువుల అప్పులు మంజూరుచేయుటలో అధికారులు చేస్తున్న ఆలస్యాన్ని అరికట్టాలి. ఎరువుల ఫారములను ఏప్రిల్, మే నెలల్లోనే రైతులకు పంపిణీ చెయ్యాలి. జూన్ నాటికి అప్పులు మంజూరుచెయ్యాలి. బాయిలుపట్టాలు వున్నపుడు అందరి అంగీకారమునుండాలని చెప్పుటసరికాదు. భూములున్న రైతుకు జామీన్‌దార్లు లేకుండా స్వంతపూచీపై అప్పులివ్వాలి. ఎరువు అప్పులపై వేరుశనగ, ఆముదము మొదలగునానుకపిండి, నీలి రైతాంగము నకు ప్రభుత్వమే అందజెయ్యాలి.

నీటి పారుదల భూములకు ఎకరము ఒకటికి రూ100/-లు, మెట్టభూములకు రు 50/- లు ఎరువుల అప్పులివ్వాలి.

మహాసభలో చర్చించిన సమస్యలపై ప్రభుత్వంలో సంప్రతించటానికి క్రిందివారితో ఒక రాయబార వర్గాన్ని ఎన్నుకున్నారు. శ్రీయుతులు యం. లక్ష్మీనారాయణరెడ్డి (యం. యల్. ఏ.), పురిమెట్ల వెంకట్రామప్ప, శెట్టి మల్లప్ప, జి. యస్. గౌడు, యం. సిద్ధలింగప్ప, సిద్ధలింగయ్య స్వామి, కోగిలకోటి దాసరెడ్డి, బాణాపురం బసవనగౌడ్, ఆదెప్ప (బల్లూరు).

బహిరంగ సభ

రాత్రి శ్రీ జి. యస్. గౌడు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. సభలో శ్రీ చంద్ర పుల్లారెడ్డి ఉపన్యసిస్తూ ఇలా అన్నారు:

"దిగువ కాల్వక్రింద, 1954 నుండి 4 తాలూకాలలో 25. వేల ఎకరాలు మాత్రం సాగయింది.

శ్రీ నాగిరెడ్డి తదితర ఆంధ్ర పార్లమెంటు సభ్యులుఢిల్లీ ప్రభుత్వ దృష్టికి ఎరువుకాలువ సమస్యను తేగా, దిగువ కాలువక్రింద 1లక్ష 48 వేలఎకరములు సాగు చేయలేదు కాబట్టి మీకు ఎగువ కాలువ ఎందుకని ఢిల్లీ ప్రభుత్వము చెప్పింది.

మరి రైతులు దిగువకాలువ ఆయకట్టు అభివృద్ధి చేయలేకపోవడానికి కారణమేమి? ఈ కాలువ నీరు ప్రవహించే ప్రాంతమంతా దురదృష్టవశాత్తు బీద ప్రాంతం. ఈ భూమిని తడిగా మార్చడానికి ఎకరానికి రు 500 లు అవసరం. నీరు పారే కుష్కిగా మార్చడానికి రు. 300 అవసరం, ఈరీతిన 30 వేల ఎకరాల తరిసాగుకు 1 కోటి 50 లక్షల రూపాయలు, 1 లక్షా 18 వేల ఎకరాలకు 3 కోట్ల 54 లక్షల రూపాయలు మొత్తం 4 కోట్ల 70 లక్షల రూపాయలు అవసరమవుతుంది.

ఇది యిట్లుండగా శ్రీ కళా వెంకట్రావుగారు ప్రాజెక్టు కట్టడంతో తమ బాధ్యత అయిపోయినట్టు మాతో చెప్పారు. ఇది "యిల్లుఅలుకగానే పండుగ అయినట్లు" ఉంది. ఇక ఈ తాలూకాలో 11 వేలపైచిలుకు ఎకరాల సాగుకావలసి వుండగా 16 వందల ఎకరాలు మాత్రంసాగైంది. ఇందులో 11 వందల తరి 500 ఎకరాలు కుష్కిసాగైంది. ఇందుకు 4 సంవత్సరాలనుండి ప్రభుత్వం 6 లక్షల మాత్రము అప్పుల రూపంగా ఖర్చుపెట్టారు ఎకరాకు రూ 500/- ఖర్చుపెట్టవలసియుండగా రూ 60/-లు మాత్రమే ఇచ్చిన్నట్టు మాట. ఒకవైపు కూటికిబరగని కూలీలు చాలి చాలని పంటలు పండించే రైతులు, అస్వలపాలైన రైతులు, సాగు చేయలేకపోతున్నారు. మరోవైపు ఉన్న ధనికులు, భూస్వాములు నూర్లకొలది యకరాలు తమ గుప్పెటలో పెట్టుకొని తరిసాగుకు తగిన శ్రద్ధతీసి కొనడంలేదు. తమ చేతినుండి పెట్టుబడి పెట్టి తరిసాగుఅభివృద్ధిచేయకుండ, ఎంత సేపూ కోరుద్వారా వచ్చేపంటనంతా తామే అనుభవించడానికి ప్రయత్నము చేస్తున్నారు.

ప్రభుత్వము దిగువకాలువ ఆయకట్టును అభివృద్ధి చేయడానికి 5 కోట్ల రూపాయలు ఖర్చు చేయవలసిన అవసరముండగా 1 కోటి రూపాయలు మాత్రము ఖర్చుపెట్టినది. ఈ విధముగా చేస్తే అభివృద్ధి యెలాసాధ్యం?

విదేశాల నుండి మన ప్రభుత్వం ధాన్యం కోసరం యేటా వందకోట్ల రూపాయలు ఖర్చు పెట్టుతూంది. ఇందులో తుంగభద్ర దిగువకాలువ అభివృద్ధికి 5 కోట్ల రూపాయలు మాత్రము ఖర్చు పెట్టబడితే రెండు సంవత్సరాలలో అత్యధిక పంటలను పండించి విదేశాల నుండి ధాన్యం తెప్పించుకొనుట కొంతవరకు తగ్గించుకోవచ్చుగదా!

అయితే ఖర్చు పెట్టవలసిన 5 కోట్ల రూపాయలు పెట్టకపోగా రైతులపై భరింపరాని పన్నులు వేస్తుంది ప్రభుత్వం. వచ్చే సంవత్సరముండి సాగు చేసినా, చేయకపోయినా తరి యకరాకు రూ 15/- లు కుష్కి యకరాకు రు 10/- లు పన్నులు, సర్‌చార్జీలు, వాణిజ్య పన్నులు, అభివృద్ధి పన్నులు వగైరాలు కలిపితే తరికి 1 ఎ. కు రూ. 15/- నుండి 40/- వరకు, కుష్కి 1 ఎ. కు రూ 10/- నుండి రూ 30/- వరకు విధించబోతున్నారు.

రైతులు భూములమ్ముకొనే ప్రమాదం

క్రొత్తగా సాగుచేసే రైతుకుభూమి చదునుకు అయ్యే ఖర్చుగాక ఎరువులకు కనీసం రు 50 లు, పన్నుకు రు 30/- ఖర్చుపెట్టిన పండిన పంట లెక్కట్టగా ఎకరాకు రు. 100 లు ఆదాయం రావడము ఎంతో కష్టం. ఈ వచ్చిన ఆదాయంలో ముందు సంవత్సరపు పంటకు ఎరువులు, ఎద్దులు, యింటి ఖర్చులు భరించలేనిస్థితిలో రైతులుపడి తరిసాగుపైన అసంతృప్తిచెంది భూములు అమ్ముడానికి తయారయ్యే అపాయమున్నది.

పన్నుల భారముతో పంటలలో తగిన ఆదాయం లేకపోవడంచేత అభివృద్ధి సాధ్యంకాక రైతులు నిరుత్సాహపడి నాశనమయ్యేస్థితి రావచ్చు.

అనుభవములేని వుద్యోగులు తగిన సలహాలు యివ్వలేకపోతున్నారు. రైతులతో అవినాభావ సంబంధముపెట్టుకోలేకపోతున్నారు.

ఇటువంటి భౌతికస్థితులలో రైతులు చేతులు ముడుచుకొని చూస్తూ కూర్చోంటే ఆయకట్టు అభివృద్ధిని సాధించలేము.

కనుక 4 తాలూకాల రైతులు ఐక్యమై సంఘాలుగ ఏర్పడి తగిన ఆందోళన సాగిస్తే కొంతవరకు ప్రయోజన ముండక తప్పదు. ఈ కర్తవ్యాన్ని మీరు నెరవేర్చాలి."

శ్రీయుతులు యం. లక్ష్మీనారాయణరెడ్డి, వెంకట్రామప్పగార్లు ప్రసంగించారు.

అధ్యక్షులు జి. యస్. గౌడుగారి వందన సమర్పణతో సభ్ముగిసింది.

కమ్యూనిస్టుపార్టీకి పణుకూరులో విరాళాలు

పణుకూరు, జనవరి 31

విజయవాడ తాలూకా పణుకూరు గ్రామంలో కమ్యూనిస్టుకమిటీ తీసుకొన్న కోటాసమించి రు 800 లు విరాళాలు సేకరించారు. రు 300 లు వెంటనే వసూలయ్యాయి.

తాలూకా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ అన్నే చలపతిరావుగారు, కౌన్సిల్ సభ్యులు శ్రీ పన్నే వెంకటరత్నం తదితర సభ్యులు సానుభూతిపరులు, పార్టీయేతర పెద్దలైన రాబి జాకి రామయ్య మొదలైనవారు దళంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

యలమంచిలి

నర్సాపురం తాలూకా యలమంచిలి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి యింతవరకు 12 బస్తాల ధాన్యం విరాళంగా వచ్చింది.

కోమర్రు

తణుకు తాలూకా, అత్తిలి ఫిర్కా కోమర్రులో జనవరి 28 వ తేదీ గ్రామ కమ్యూనిస్టుపార్టీ సర్వసభ్య సమావేశం కొడవటి భద్రియ్యగారి అధ్యక్షతన జరిగింది. జిల్లా కౌన్సిలు సభ్యుడు పి. పుల్లేశ్వర్రావుసమావేశంలో పాల్గొన్నారు. పార్టీ నిధికి రు 50/- లు వరకు వాగ్దానం చేశారు. గ్రామంలో తిరిగి రు 150/- లు వసూలు చేయాలని తీర్మానించారు.

చించినాడ

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా చించినాడలో జనవరి 21 వ తేదీ బహిరంగసభ సందర్భంగా కమ్యూనిస్టుపార్టీనిధికి రు 40 లు విరాళం వచ్చింది. స్థానిక పార్టీకార్యకర్తలు మరో రు 260 చందాలు వసూలుచేశారు.

దొడ్డిపట్ల

నర్సాపురం తాలూకా దొడ్డిపట్ల గ్రామంలో బహిరంగసభ సందర్భంగా కమ్యూనిస్టుపార్టీ నిధికి రు 36-3-0 లు పోగుకాగా, మరో రు 30 లు వాగ్దానాలు వచ్చాయి.

పాల్వంచ తాలూకా కమిటీ నిర్ణయం

శ్రీరాంపురం, జనవరి 30

ఖమ్మంజిల్లా పాల్వంచతాలూకాలో కమ్యూనిస్టుపార్టీ నిధికి 5 వేల రూపాయలు సేకరించాలని తాలూకా కమ్యూనిస్టు కమిటీ నిర్ణయించింది.

ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశం యీ నెల 23, 24 తేదీలలో నాగుపల్లిశివారు శ్రీరామంపురం గ్రామంలో శ్రీనాండపాటి సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో రాష్ట్ర సభ్యులు శ్రీ వీరమాచనేని ప్రసాదరావు, అఖిల భారత గని కార్మికసంఘ కార్యవర్గి శ్రీ పర్సా సత్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీ పర్సా సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టుమహాసభ రూపొందించిన నిర్ణయాలను జిల్లా కమ్యూనిస్టు సమితి నిర్ణయించిన తక్షణ కర్తవ్యాలను వివరించారు.

పార్టీనిధి వసూళ్ళకై తాలూకాను అయిదు భాగాలుగా విభజించి ప్రాంతీయ దళాలను ఏర్పాటుచేశారు.

అనంతరం వేతన రాఘవయ్య, మురహరి మస్తానురావు, మహమ్మదు సులేమానుగార్లతో తాలూకా ఆఫీసు కమిటీని ఎన్నుకొన్నారు. శ్రీ ప్రసాదరావు కమ్యూనిస్టుపార్టీ త్యాగదీక్షను, పార్టీ సభ్యుల క్రమశిక్షణ వివరిస్తూ, ఆంధ్రలో కమ్యూనిస్టు ఉద్యమానికి తలమానికమైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య దృఢదీక్షను, త్యాగనిరతిని పార్టీ సభ్యులు ఆదర్శంగా పెట్టుకోవాలని ఉద్బోధించారు.

24 వ తేదీ సాయంత్రం పరిసర గ్రామాలలో వూరేగింపులు జరిగాయి. రాత్రి జరిగిన బహిరంగసభకు శ్రీ మోరంపూడి వెంకట్రామయ్యగారు అధ్యక్షత వహించారు. శ్రీ ప్రసాదరావు మాట్లాడుతూ పాల్వంచ తాలూకాలో పన్నెండు సంవత్సరములనాడు కమ్యూనిస్టు పార్టీ ప్రప్రథమంగా యీ గ్రామంలోనే జన్మించిందని యీ గ్రామ ప్రజలే తాలూకా వుద్యమానికి పునాదులు వేశారని నేడు తాలూకాలో మూడు వందలమంది సభ్యత్వం కలిగి పార్టీ దినదినప్రవర్ధమాన మౌతూ వున్నదని అన్నారు.

శ్రీ పర్సా సత్యనారాయణ తాలూకా కార్యదర్శి శ్రీ కొట్టి వెన్నారెడ్డి ప్రసంగించారు. సభలో పదిహేనువందలమంది ప్రజలు పాల్గొన్నారు. ఉపన్యాసముల అనంతరం షేక్ మీరా దళంవారిచే "పల్నాటి యుద్ధం" బుర్రకథ చెప్పబడింది.

ఇటీవల గొల్లప్రోలు (తూ. గో. జిల్లా) లో జరిగిన శ్రీ కొప్పరపు సుబ్బారావు స్మారక నాటకకళాపరిషత్ పోటీలలో "ఫైనల్ రిహార్సల్" నాటికకు ఉత్తమ ప్రదర్శనా బహుమతిపొందిన బాపట్ల, వినోదా ఆర్ట్ థియేటర్, నటబృందం. కూర్చున్నవారు (ఎడమనుండి): శ్రీయుతులు టి. నాగేశ్వరరావు, ఎమ్. బి. జి. శర్మ (గౌ॥ అధ్యక్షులు), బి. రామచంద్రరావు (రచయిత), ఎన్. గురుమూర్తి.

నిలబడినవారు (ఎడమనుండి): శ్రీ వి. రామకృష్ణ, ఎ. సుబ్బులు (మేకప్) టి. వి. సుబ్బారావులు.

బూటుక భూసంస్కరణలకు వ్యతిరేకంగా ఆందోళన

తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయ కార్మిక కార్యకర్తల కార్యక్రమం

అంబాజీపే

హొండూరాస్ నిరంకుశ ప్రభుత్వం

కొలది రోజులలో పతనం ఖాయమని విప్లవకారుల ప్రకటన

బ్రిటిష్ హొండూరాస్, జనవరి 30

బ్రిటిష్ హొండూరాస్‌లో డాక్టర్ రేమన్ విల్లేజామోరేల్స్ అధ్యక్షతన వున్న ప్రస్తుత నిరంకుశ ప్రభుత్వానికి "కొలది రోజుల్లోనే" ఉద్వాసన జరుగుతుందని హొండూరాస్ విముక్తిఉద్యమానికి సంబంధించినతిరుగుబాటుదార్లు రేడియో నేడొక ప్రకటనచేసింది.

హొండూరాస్ పర్వతాల్లో ఎక్కడో ఒకచోటనుండి ఈ తిరుగుబాటుదార్లు తమ రహస్య రేడియో కేంద్రంనుండి ఈ ప్రసారం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుత నిరంకుశ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ప్రజలంతా సిద్ధంకండి అని తిరుగుబాటుదార్లు ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు.

బ్రిటిష్ హొండూరాస్ మధ్య అమెరికా దేశాలలో ఒకటి. దీని వైశాల్యం 44, 275 చదరపు మైళ్ళు. జనాభా సుమారు 12 లక్షల వైచిలుకు వుంటుంది.

సింగపూర్ మంత్రి రాజీనామా

సింగపూర్, జనవరి 31

సింగపూర్ రహదార్ల శాఖా మంత్రి ఫ్రాన్సిస్ థామస్, సింగపూర్ ముఖ్య మంత్రి లిమ్‌యూహాక్‌తో నూతన పార్టీ వ్యవస్థాపన విషయమై విభేదాలొచ్చి రాజీనామా యిచ్చారు.

ముఖ్యమంత్రి "సింగపూర్ పీపుల్స్ ఎలయన్స్" పార్టీ నొకదాన్ని స్థాపించారు.

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై విశ్వాస రాహిత్య తీర్మానం

కేప్‌టౌన్, జనవరి 30

దక్షిణాఫ్రికా ప్రభుత్వంపై నేడు పార్లమెంటులో విశ్వాస రాహిత్య తీర్మానం ప్రవేశపెట్టగా అది 90-55 ఓట్లు మెజారిటీతో వీగిపోయింది.

కాంగ్రెసులోని "సోషలిస్టు వేదిక"

ఫిబ్రవరి 14, 15 తేదీలలో సమావేశం

న్యూఢిల్లీ, జనవరి 31

నాగపూర్ కాంగ్రెస్ తీర్మానాన్ని ప్రధానంగా భూసంస్కరణపై చేసిన తీర్మానాన్ని ఎలా అమలు జరిపాలన్న విషయమై చర్చించేందుకుగాను రాష్ట్ర శాసనసభలకు చెందిన కాంగ్రెస్ సభ్యులు 150 మంది, 50 మంది పార్లమెంటు సభ్యులు ఫిబ్రవరి 14, 15 తేదీలలో సమావేశం కానున్నారని నేడిక్కడ తెలియవచ్చింది.

"కాంగ్రెసు సోషలిస్టు వేదిక" తరఫున ప్రణాళిక ఉపమంత్రి శ్రీ శ్యామానందన్ మిశ్రా, అన్సార్ హర్వానీ, టి. విశ్వనాథరెడ్డిగారలు ఆహ్వానాలు పంపారు.

ఈ సమావేశంలో తృతీయ పంచవర్ష ప్రణాళికపట్ల సోషలిస్టు వేదిక దృక్పథాన్ని గూర్చి కూడ చర్చ జరుగుతుందని తెలుస్తోంది.

కులతత్వ నిర్మూలన

మహిళలు ముందంజవేయాలని శ్రీమతి ఆల్వా ఉద్బోధ

లక్నో, జనవరి 31

నేటి మన సమాజంలోని కులతత్వ నిర్మూలనకై భారత మహిళలు నడుం బిగించాలని నేడు అఖిలభారత మహిళా సంక్షేమ మహాసభలో అధ్యక్షోపన్యాసమిస్తూ కేంద్రవ్యవహారాల ఉపమంత్రి శ్రీమతి దుర్గాబాయి ఆల్వా ఉద్బోధించారు.

శతాబ్దాలుగా వేశ్యాలంపటత్వాన్ని పెంచి పోషించింది, పురుషులే కాని స్త్రీలు కాదని ఇది దురదృష్టకరమైన విషయమని ఆమె ఈ సందర్భంలో అన్నారు.

సమాజంలో స్త్రీలకు భద్రత లేకపోవడం, అసమంజసమైన వివాహాలూ స్త్రీల కన్నీటిగాథలకు హేతువులని, ఇవి మహిళాభ్యున్నతిని అరికట్టాయని అన్నారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీపతి సుచేత కృపలానీ మహాసభకు ప్రారంభించారు. సభకు దేశం నలుమూలల నుండి 100 మంది ప్రతినిధులువచ్చారు.

శ్రీ రావి నారాయణ రెడ్డిగారికి పౌరసన్మానం

ఆదిలాబాద్, జనవరి 31

"ప్రధాని నెహ్రూ, ఆయన సహచరులు మరికొందరు దేశభక్తులు, ఉత్తరపు జాతీయ నాయకులు అనటంలో సందేహంలేదు. అయితే అంతమాత్రాన కాంగ్రెసు సంస్థ అంతా మంచిదని అర్థంకాదు. నిజానికి కాంగ్రెసు ఈ నాడు కుక్కలు చింపిన విస్తరి చందంగా వుందని" రాష్ట్ర శాసనసభలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ రావి నారాయణరెడ్డిగారు ఇక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

ఆదిలాబాద్‌లో జరిగిన పౌరవిందుల వారోత్సవసందర్భంలో మున్సిపాలిటీ వారు శ్రీ రావి నారాయణరెడ్డిగారిని ఆహ్వానించారు.

ఈ సందర్భంలోనే శ్రీ నారాయణ రెడ్డిగారు వచ్చారు. ఎబ్బాడా, బూత్, ఆదిలాబాద్‌లలో పర్యటించి, బహిరంగసభలలో ప్రసంగించారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీవారు ఇచ్చిన పౌరసన్మానాన్నికూడా ఆయన స్వీకరించారు.

మున్సిపాలిటీల అధికారాలను ప్రభుత్వం హరిస్తున్నదనీ, ఇందుకు నిదర్శనంగా విశోదపన్నును ప్రభుత్వం స్వాధీనం చేసుకోటాన్ని తీసుకోవచ్చునని ఆయన వివరించారు.

కేరళ ప్రభుత్వంపై దుష్ప్రచారం సాగించే దృష్టితో కొందరు కేరళలో రాజకీయ హత్యలు సాగించబడుతున్నాయంటూఅబద్ధప్రచారంసాగిస్తున్నారు. కాని, ఈ ప్రచారం సాగించే ప్రబుద్ధులే ఆంధ్రలో జరుగుతున్న రాజకీయ హత్యలుగురించి పల్లెత్తుమాట పలకటం లేదని ఆయన విమర్శించారు.

ఆదిలాబాద్‌లో "ఆజాద్ మైదాన్" ప్రారంభోత్సవం

శ్రీ రావి నారాయణరెడ్డి ప్రసంగం

హైద్రాబాద్, జనవరి 30

ఆదిలాబాద్ పట్టణంలోని బస్సు స్టాండులో "ఆజాద్ మైదాన్"కుశాసన సభలో ప్రతిపక్షఉపనాయకులుశ్రీరావి నారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు. పాలానా ఆజాద్ భారత దేశానికి చేసిన అమోఘమైన సేవను శ్రీ నారాయణరెడ్డిగారు ఈ సందర్భంలో ఉద్గాడించారు.

అశోక చక్రవర్తిచే ప్రతిపాదించబడి, గాంధీజీచే ఆచరించబడిన అహింసా సూత్రాలను ఆజాద్ శిరసావహించారని ఆయన అన్నారు. మహాజాతీయ నాయకుని స్మృత్యర్థం "ఆజాద్ మైదాన్"ను ఆదిలాబాద్ మున్సిపాలిటీవారు ఏర్పాటుచేయటం అభినందించతగ్గ విషయమని ఆయన అన్నారు.

మహాత్మాగాంధీ, అశోక రోడ్డులకు కూడా శ్రీ రావి నారాయణరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపారు.

ఆంధ్రప్రదేశ్ రాజకీయ మహాసభ

ఏప్రిల్ ఆఖరివారంలో ఖమ్మంలో

హైద్రాబాద్, జనవరి 31

ఆంధ్రప్రదేశ్ రాజకీయ మహాసభ ఖమ్మంలో ఏప్రిల్ ఆఖరివారంలో జరపాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది.

ఇరిగేషన్ మంత్రి శ్రీ జె. వి. నర్సింగరావుగారి అధ్యక్షతన సమావేశమైన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

ఈ మహాసభకు సన్నాహాలు చేసేనిమిత్తం శ్రీ జె. వెంగళరావుగారి అధ్యక్షతన, 44 మందితో కూడిన ఒక ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు.

విళంబినామ సంవత్సర

చాంద్రమాన పుష్యమాసం

బహుళ సప్తమి ఉ. 9-55

అనూరాధ రా. 1-45

హైద్రాబాద్ విశేషాలు

గాంధీ మెమోరియల్ కాలేజీ దినోత్సవం

హైద్రాబాద్, జనవరి 31

గాంధీ మెమోరియల్ కాలేజీ దినోత్సవం జనవరి 28 వ తేదీన జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు ఉస్మానియా యూనివర్శిటీ వైస్‌ఛాన్సలర్ అధ్యక్షత వహించారు.

కాలేజీ యూనియన్ కార్యదర్శి సాంవత్సరిక నివేదిక సమర్పించారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్. జయరామ్‌గారు అతిథులకు స్వాగతం చెప్పారు.

వైజ్ఞానిక ప్రదర్శనలతో ఈ ఉత్సవం ముగిసింది.

లింకన్ వర్ధంతి వ్యాసరచన పోటీ

అమెరికా నాయకుడు అబ్రహాం లింకన్ 150 వ వర్ధంతి సందర్భంలో హైద్రాబాద్‌లోని లింకన్ సొసైటీ వారు వ్యాసరచనా పోటీని ఏర్పాటుచేశారు. ఈ పోటీలో విద్యార్థులంతా పాల్గొనవచ్చు. ఈ పోటీకి పంపించే వ్యాసాలు 500 మాటలకు మించకుండా వుండాలి. ఫిబ్రవరి 7 వ తేదీ లోగా ఈ క్రింది చిరునామాకు వ్యాసాలుపంపించాలి: ఎ/7 మనోహర్ భవన్, పంజగుట్ట, హైద్రాబాద్.

విద్యుచ్ఛక్తి శాఖ కార్మికుల సభ

హింద్ మజ్దూర్ సంఘానికి అనుబంధించబడిన విద్యుచ్ఛక్తి పనివారల సంఘ సర్వసభ్యసమావేశం శ్రీ బి. యస్. మహదేవ్ సింగ్‌గారి అధ్యక్షతన జనవరి 29 వ తేదీన జరిగింది.

విద్యుచ్ఛక్తిశాఖకు సంబంధించిన పనులను ప్రయివేట్ కాంట్రాక్టర్లకు యివ్వాలని ప్రభుత్వంచేస్తున్న యోచన వల్ల కొందరు కార్మికులు నిరుద్యోగులు కాగల ప్రమాదం వుందని హెచ్చరిస్తూ తీర్మానించారు.

ముషీరాబాద్ వార్డు ప్ర. సో. పార్టీ మహాసభ

ముషీరాబాద్ వార్డు ప్ర. సో. పార్టీ ద్వితీయ మహాసభ శ్రీరామమూర్తి నాయుడుగారి అధ్యక్షతన ఫిబ్రవరి 1 వ తేదీన జరుగుతుంది.

రాష్ట్ర ప్ర. సో. పార్టీ నాయకుడు శ్రీ ఎస్. బి. గిరిగారు జండాను ఎగురవేస్తారు. ఆరోజు సాయంత్రం బహిరంగసభ జరగటంతో ఈ మహాసభ సమాప్తం అవుతుంది.

సింగరేణి కార్మికుల కోర్కెలు

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హైద్రాబాద్‌శాఖ అధ్యక్షుడు రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిని కలుసుకొని, సింగరేణి కార్మికుల కోర్కెలను గురించి నివేదించారు.

ఫిబ్రవరి 17 వ తేదీన ఆంధ్రప్రదేశ్‌గని కార్మికుల సమాఖ్య ప్రతినిధి వర్గం ఒకటి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలుసుకొనబోతున్నది.

జంట నగరాలలో గాంధీ వర్ధంతి సభలు

హైద్రాబాద్, జనవరి 31

జంట నగరాల ప్రజలు దేశస్వాతంత్ర్యంకోసం సర్వస్వం త్యాగంచేసిన మహాత్మాగాంధీ, తదితర మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు.

సరిగా ఉదయం పది గంటలకల్లా రోడ్లపై రాకపోకలన్నీ నిలచిపోయాయి.

ప్రభుత్వ కార్యాలయాలలోను, ఫ్యాక్టరీలలోను, పాఠశాలలోను, విద్యాలయాలలోను రెండు నిముషాలసేపు మౌనం పాటించారు.

కావ్యగానం

ఫిబ్రవరి రెండవ తేదీ సాయంత్రం 6 గంటలకు శ్రీకృష్ణదేవరాయ ఆంధ్రభాషా నిలయంలో శ్రీ శంకరంబాడి సుందరాచారిగారు కావ్యగానం చేస్తారు. శ్రీమాన్ ఇ. వెంకట వీరరాఘవాచార్యులగారు అధ్యక్షత వహిస్తారు.

జెన్ విజ్ఞానశాస్త్రవేత్త ప్రసంగం

జెన్ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టరు ఇవాన్ మాలెక్ ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రము 5-30 గంటలకు వై. డబ్ల్యు. సి. ఎ. హాలులో భారత విజ్ఞాన శాస్త్రవేత్తల సంఘం హైద్రాబాద్ శాఖవారు ఏర్పాటుచేస్తున్న సభలో ప్రసంగిస్తారు.

కోయంబత్తూరు మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల నియామకంలో అన్యాయం జరిగినదంటూ స్థానిక కాంగ్రెసువారి నిరాహారదీక్ష ప్రారంభించారు.

'బోధ్‌లో మంత్రుల ప్రసంగాలు ప్రజాస్వామ్య విరుద్ధం'

జనవరి 6 న జరిగిన సంఘటనపై తాలూకా కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

బోధ్, జనవరి 30

ప్రతిపక్ష పార్టీద్వారా ప్రజలు ఇచ్చే విజ్ఞప్తులను తాము పరిశీలించబోమని రాష్ట్ర మంత్రులు ఈనెల 6 న బోధ్ పట్టణంలో బహిరంగసభలో చేసిన ప్రసంగాలూ, వారికి విజ్ఞప్తులివ్వడానికివచ్చిన 2500 మంది రైతులపట్ల వారవలంబించిన నైజాన్ని ప్రజాస్వామ్య విధానానికి గొడ్డలిపెట్టు" అని బోధ్ తాలూకా కమ్యూనిస్టుకమిటీ తీర్మానించింది.

బోధ్ పట్టణానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మరిముగ్గురు మంత్రులు ఈనెల 6 న వచ్చి వారి రాకకోసం వేచివున్న రైతులను చూడడానికి, వారి విజ్ఞాపనలు స్వీకరించడానికి నిరాకరించిన విషయం పాఠకులకు విదితమే.

బోధ్ తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యనిర్వాహకవర్గ సమావేశము ఈనెల 22 న శ్రీ యెలేటిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

శ్రీ గుండేరావు (జిల్లా కార్యవర్గ సభ్యుడు) జిల్లా మహాసభనుండి నేటి వరకు పార్టీ కార్యకలాపాలను గురించి నివేదిక సమర్పించారు.

శ్రీ పి. రాజారెడ్డి (జిల్లా కార్యవర్గ సభ్యుడు) వ్యాపార పంటల పన్ను మాఫీకై పార్టీ మరియు రైతుసంఘాల ఆధ్వర్యాన జరిగిన ఆందోళనఫలితాలను వివరించారు.

ఇంతకు క్రితము తాలూకా కార్యవర్గంలో ముగ్గురు మాత్రమే ఉండేవారు. కాని నేటి ఉద్యమ పరిస్థితుల దృష్ట్యా 5 గురితో కూడుకొన్న కార్యవర్గాన్ని యెన్నుకొన్నారు:

శ్రీయుతులు శంకర్రావు, ఏ. బాపురెడ్డి, డా. లక్ష్మణరావు, సూర్యనారాయణరావు, యెలేటిరెడ్డిగార్లు సభ్యులు.

జనవరి 27 నుండి ఫిబ్రవరి నెలాఖరువరకు తాలూకాలోని ప్రతి గ్రామానికి దళాలవారీగా వెళ్లి నాల్గు వేల రూపాయల నిధి సేకరించవలెనని నిర్ణయించారు.

రెండు సంవత్సరాల వాణిజ్య పంటల పన్ను మాఫీకై ఐక్యసంఘటన నేర్పరచి ఆందోళన జరపాలని తీర్మానించారు.

తరువాత క్రింది తీర్మానం చేశారు.

జనవరి 6 వ తేదీ రాష్ట్ర ముఖ్యమంత్రి ముగ్గురు మంత్రులు బోధ్ పట్టణానికి వచ్చిన సందర్భంలో 2500 మంది రైతులు తమ సమస్యలనుగురించి మెమోరాండము యిచ్చుటకై వేచియుండగా మంత్రులు వారిని కలుసుకొనడానికి నిరాకరించి, స్థానిక కాంగ్రెసుపార్టీ యేర్పరచిన బహిరంగ సభలో పాల్గొనుటకు వెళ్ళారు. ఆ సభలో వారు "ప్రతిపక్ష పార్టీల ద్వారా యే మెమోరాండం యిచ్చినా విచారించ"మని ఉపన్యసించారు. ఈ ప్రజాస్వామ్య వ్యతిరేక పద్ధతికీ, మంత్రుల పక్షపాత నైజానికీ తాలూకా కార్యనిర్వాహక వర్గము అసంతృప్తి వెల్లడిస్తూ, మంత్రుల ప్రసంగాలు ప్రజాస్వామ్య విధానానికి గొడ్డలిపెట్టని నిరసించింది.

ఆసియా, ఆఫ్రికా యువజన మహాసభ

భారత ప్రతినిధివర్గం పయనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1

కైరోలో ఫిబ్రవరి 2 నుంచి 8 వ తేదీవరకు జరుగబోతున్న ఆసియా, ఆఫ్రికా యువజన మహాసభలో పాల్గొనే నిమిత్తం తొమ్మిదిమందితో కూడిన భారత ప్రతినిధివర్గం ఒకటి ఇక్కడ నుంచి బయలుదేరింది.

ఈ ప్రతినిధివర్గానికి శ్రీ రామలాల్ పరీక్ నాయకుడుగా వ్యవహరిస్తారు.

పశుప్రదర్శనలో బహుమతులు

కాకినాడ, జనవరి 30

ఇక్కడ జరిగిన ఆంధ్రప్రదేశ్ పశుప్రదర్శనంలో యీ క్రింది వారి పశువులకు బహుమతులు వచ్చాయి.

ఒంగోలుజాతి ఎద్దులు: శ్రీ వై. పట్టాభిరామయ్య (పెదపూడి).

ఒంగోలుజాతి ఛాంపియన్: శ్రీ నిహెచ్. నాగేశ్వరరావు (గుడివాడ).

ముర్రాజాతి ఆంబోతు: పామర్రు పంచాయితీబోర్డు ప్రెసిడెంటు.

ముర్రా గేదె: వై. సీతారామరాజు (యండమూరు).

ముర్రా ఛాంపియన్: పామర్రు పంచాయితీబోర్డు ప్రెసిడెంటు.

మధుర జైల్లో ఆర్గుసు స్టైదీలు ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు హాజరయ్యారు.

నిందితుడే న్యాయ విచారణ చేయగోరడం సబబా?

రంగారెడ్డిగారికి లచ్చన్నగారి ప్రశ్న

హైద్రాబాదు, జనవరి 30

తిరుగుబాటు కాంగ్రెసు వారిపై ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డిగారు చేసిన విమర్శకు గౌతు లచ్చన్నగారు జవాబిస్తూ, నిందితుడే న్యాయ విచారణ చేయగోరడం సబబా అని ప్రశ్నించారు. కాంగ్రెసు సంస్థ వ్యవహారాలనుగురించీ, కాంగ్రెసు పాలనను గురించీ తిరుగుబాటుదార్లు తమ ఫిర్యాదులను కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి పంపారని, ఇది రెండేళ్ల నుంచీ నలుగుతున్న సమస్య అనీ లచ్చన్నగారు పేర్కొన్నారు.

ఈ ఫిర్యాదులను ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు ముందు చేయడమంటే నిందితుడినే న్యాయ విచారణ చేయమనడం లాంటిదౌతుందన్నారు. అందుకని ఈ ఫిర్యాదులను తమకు తెలియచేయ లేదని చేసే వాదనలో పస లేదన్నారు.

కాంగ్రెసు నుంచి నైదొలగిన వారు తమ శాసనసభ్యత్వానికి రాజీనామా ఇవ్వాలని రంగారెడ్డిగారంటున్నారు. అలా అనేముందు ఐక్య కాంగ్రెసు పక్షాన ఎన్నికైన అధికార కాంగ్రెసు వారు తామే ముందు రాజీనామాలివ్వవలసి వుంటుంది అని లచ్చన్నగారన్నారు.

పాక్ అమెరికా ఆర్థిక, సాంకేతిక ఒప్పందాలు

కరాచీ, జనవరి 31

పాకిస్తాన్‌లో అమెరికా సహాయంతో కొనసాగే ఆర్థిక, సాంకేతిక పథకాలనుగురించి ఉభయప్రభుత్వాల మధ్య ఇప్పుడు మొత్తం తొమ్మిది ఒప్పందాలు కుదిరాయి. ఈ తొమ్మిదింటిపైనా ఈవేళ సంతకాలుజరిగాయి.

పాకిస్తాన్‌లో అణుశక్తి కేంద్ర నిర్మాణ పథకం వీటిలో ఒకటి. ఈ పథకాలకంద మొత్తం 8,28,000 డాలర్లను ఖర్చుపెట్టడానికి అమెరికా అంగీకరించింది. ఇదికాక, పాకిస్తాన్‌లో పదికోట్ల రూపాయలమేరకు విలువగల ఆస్తిపాస్తులను కూడా అమెరికా పాక్ ప్రభుత్వానికి అప్పగించివేస్తుంది.

పాకిస్తాన్‌లోని వివిధ పథకాలను గురించి పాక్, అమెరికా ప్రభుత్వాల మధ్య ఇదివరకే మరొక 14 ఒప్పందాలు కిందటి నెలలో జరిగాయి.

'అహింసాయుత విప్లవం సాగించండి'

పీడితులందరికి శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఉద్బోధ

బెంగుళూరు, జనవరి 31

సమాజంలో అట్టడుగునపడి అణగారుతున్న పీడితులు, తాడితులంతా కలిసి పరపీడనా, దోపిడీలను నిర్మూలించే నిమిత్తం అహింసాయుత విప్లవం ప్రారంభించాలని కేంద్ర రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ మైసూరు రాష్ట్రి వెనుకబడిన జాతుల మహాసభను ప్రారంభిస్తూ ఉద్బోధించారు

సమాజంలో పాదుకుపోయిన సాంఘిక విలువలను మార్చువేయనిదే ఆర్థిక విప్లవం గురించి చెప్పే కబుర్లన్నీ నట్టి మాటలుగా మాత్రమే మిగిలిపోతాయని ఆయన అన్నారు.

హరిజనుల సమస్యలన్నీ పరిష్కారమైపోయినట్లు కొందరు చెప్పుతున్నారు. కాని, ఇది వాస్తవంకాదు. హరిజనోద్ధరణ విషయంలో గాంధీజీ కన్నకలలు ఇంకా ఆచరణరూపం ధరించనేలేదని శ్రీ జగ్‌జీవన్‌రామ్ అన్నారు.

మధ్యప్రదేశ్‌లో భూసంస్కరణలు

భోపాల్, జనవరి 30

ఫిబ్రవరి 20 వ తేదీన ప్రారంభమవుతున్న మధ్యప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశంలో భూకమతాలపై పరిమితులు విధించే బిల్లు ప్రతిపాదించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది.

కమతాలపై పరిమితికి సంబంధించిన వివిధ అంశాలను పరిశీలించే నిమిత్తం మంత్రివర్గం ఒక ఉపసంఘాన్ని నియమించింది.

బెల్జియం కాంగోలో జాతీయవాదుల అరెస్టులు

లియొపాల్డ్‌విల్లె, జనవరి 31

ఆఫ్రికాలోని బెల్జియన్ కాంగో స్వాతంత్ర్యంకోసం రాజధాని లియొపాల్డ్ విల్లెలో ఇటీవల జరిగిన ప్రదర్శనలను సాకుగా తీసుకొని బెల్జియం అధికారులు మొత్తం 15 వందలమందిని అరెస్టు చేశారు.

ఈ ప్రదర్శకులపై లియొపాల్డ్‌విల్లలోని బెల్జియన్ పలుసదారులూ, సైనికులూ దాడులు జరపడమూ ఆ సందర్భంలో చాలమంది చనిపోవడమూ పాఠకులకు తెలిసినదే. అప్పటినుండి అరెస్టులు సాగుతూనే ఉన్నాయి. నిన్న ఒక్క రోజునే జెన్‌డేల్ అనేచోట 620 మందిని అరెస్టు చేశారు.

శ్రీమతి ఇందిర

అల్హాబాద్, జనవరి 31

శ్రీమతి ఇందిరా గాంధీ నేడు ఉదయం ఢిల్లీనుండి యిక్కడికి వచ్చారు. ప్రధాని నియోజకవర్గమైన అల్హాబాద్ జిల్లాలో ఈమె నాగపూర్ కాంగ్రెస్ నిర్ణయాల్ని ప్రచారంచేస్తూ పాదయాత్ర చేయనున్నారు.

జనాభా లెక్కల అధికారులు

న్యూఢిల్లీ, జనవరి 31

ఇప్పటికి ఎనిమిదిరాష్ట్రాలలో 1961 జనాభా లెక్కల సేకరణకు నూపురిం డెంట్లనునియమించారు. మిగతారాష్ట్రాలకు త్వరలోనే నియమిస్తారు.

ఆంధ్రప్రదేశ్‌కు శ్రీ ఎ. చంద్రశేఖర్‌ను నియమించారు.

హాస్టల్ బాలికలపై చేయి చేసుకొన్న మేనేజరు అరెస్టు

గన్నవరం, జనవరి 31

కృష్ణాజిల్లాగన్నవరం హరిజనహాస్టల్ బాలికలపై చేయి చేసుకొన్నందుకు హాస్టల్ మేనేజరు శ్రీ గూడపాటి జాన్ రామకృష్ణారావుగారిని పోలీసులు అరెస్టుచేశారు. ఆయనపై ఇండియన్ పీనల్‌కోడ్ 354, 323, 374 సెక్షన్ల కింద కేసు రిజిస్టరు చేసినట్లు తెలుస్తున్నది.

నిన్న రాత్రి జాతీయ పొదుపు ఉద్యమ ప్రచార సందర్భంలో జిల్లా కలెక్టరు అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. హరిజన హాస్టల్ బాలికలు ఆ సభలో పాల్గొని గేయాలుపాడారు. సభానంతరం హాస్టల్‌కు వెళ్ళగా వారిని మేనేజరు బెత్తంతో కొట్టాడు. బాలికలు ఈ విషయం నేడు జిల్లా కలెక్టరుకు విన్నవించారు. ఆయన బాలికలను స్వయంగా పరిశీలించారు. దీనిపై దర్యాప్తు జరిపి, రిపోర్టు పంపవలసిందిగా నూజివీడు ఆర్. డి. వో. ను కోరారు.

బాలికలను తాను కొట్టినట్లు హాస్టల్ మేనేజరు అంగీకరించి, ఆ విధంగా స్టేటుమెంటు యిచ్చాడు.

మేనేజరు హాస్టల్ బాలికలచేత రోజూ కాళ్ళు పిసికించుకొంటూ వుంటాడని, వారికి ఆహారం సరిగా పెట్టడని, దుర్భాషలాడుతాడని దర్యాప్తులో వెల్లడైంది.

బాలికలు పరీక్షనిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి పంపగా, దెబ్బలున్నట్లు డాక్టరు సర్టిఫికేట్ ఇచ్చాడు.

ఇక్కడికి వచ్చిన పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి అచ్చమాంబగారికి ఈ విషయం తెలిసి హాస్టల్‌ను సందర్శించారు. దెబ్బలుతిన్న బాలికలను పరామర్శించారు. గ్రాంటు పొందుతున్న సంఖ్యకంటె తక్కువమంది విద్యార్థినులు హాస్టల్‌లో వున్నట్లు శ్రీమతి అచ్చమాంబగారు గ్రహించారు.

ఈ హాస్టల్ జాన్ రామకృష్ణరావు పేరలేదు. గుడివాడ కాపురస్తురాలు శ్రీపతి సుగుణమ్మ పేరవుంది. దీనిని జాన్ రామకృష్ణరావు బినామీగా నడుపుతున్నాడని తేలింది. అందువల్ల హాస్టల్‌లోని మిగతా బాలికలను కూడ స్థానిక ట్రావెలర్సు బంగళాకు తీసుకు వచ్చి హైస్కూలు ఉపాధ్యాయిని అజమాయిషీలో వుంచారు. దెబ్బలు తిన్న బాలికలకు తలిదండ్రుల సంఘం వారు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు.

విజయవాడలో ఆలీరియా విముక్తి ఉద్యమ నాయకుని

కార్యక్రమం వివరాలు

విజయవాడ, ఫిబ్రవరి 1

ఆల్జీరియా జాతీయ విముక్తి ఉద్యమ నాయకుడు ట్యూనిస్‌గారు ఫిబ్రవరి 2 వ తేదీన విజయవాడ వస్తున్న సందర్భంలో ఈ క్రింది కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.

ఫిబ్రవరి 1 వ తేదీ రాత్రి 1 గంటకు రైల్వే స్టేషనులో స్వాగతం.

ఫిబ్రవరి 2 వ తేదీ ఉదయం 9-30 లకు పత్రికా విలేఖరుల గోష్ఠి.

మధ్యాహ్నం: 1-15 నుండి 2-15 ల వరకు యస్.ఆర్.ఆర్.అండ్ సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సమావేశంలో ప్రసంగం. 2-30 నుండి 3-30 బార్ అసోసియేషన్‌లో ప్రసంగం. సా. 6 గం. అన్సారీ పార్కులో బహిరంగసభ. రాత్రి 9-00 ఇస్లాంపేట రాయల్ హోటల్ సెంటరులో బహిరంగసభ.

జపాన్‌లో భూకంపాలు

టోకియో, జనవరి 31

ఉత్తర జపాన్‌లో వరుసగా కొన్ని చిన్నచిన్న భూకంపాలు వచ్చాయి. డెషికుట్సు అనే నగరంలో కొన్నిఇళ్లు కూలిపోయాయి. ఒక ఆరోగ్య సదనం గోడ కూలింది.

పొగాకు ఎగుమతి

మద్రాసు, జనవరి 31

ఈ ఏడాది మన దేశం నుంచి విదేశాలకు పొగాకు ఎగుమతి ఎక్కువ కాగలదనీ దీనివల్ల సుమారు 15 కోట్ల రూపాయల మేరకు విదేశీ మారకం లభించ గలదనీ పొగాకు ఎగుమతి ప్రోత్సాహక సమితి అధ్యక్షుడు శ్రీ కె. రంగస్వామి నేడిక్కడ పత్రికల వారితో చెప్పారు. ఎగుమతులు ఎక్కువవడం, ఆంధ్రలో ఫ్లూకేర్డ్ పొగాకు ఉత్పత్తి ఎక్కువవడం ఇందుకు కారణాలని ఆయనచెప్పారు.

తప్పిపోయిన ఎడ్లుదొరికినవి

ది 21-1-1959 తేదీని ఒక బండెడ్లు ఎక్కడినుండియో పారిపోయి నా పొలములో చేరినవి. "ఎర్ల ఎడ్లు, కొమ్ములు కురచబారు, సుమారు 5 అడుగులు. 3 కాళ్లు చేసినవి. ఈజత ఎవరిదో వారు వచ్చి లోలుకుతెళ్ళవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు,

వేమన నరసింహమూర్తి నిశాని

పెనుగొండ, తణుకు తాలూకా

పశ్చిమగోదావరి జిల్లా.

మహారాజశ్రీ గుంటూరు II అడిషనల్ డిస్ట్రిక్టు మునసబుకోర్టులో

S. C. 1187/58.

కంపా జాలయ్య — వాది

Vs

తొత్తు మాలకొండయ్య — ప్రతివాది

S. C. 1187/58 నెంబరులో వాది ప్రతివాదిపై ప్రోనోటుబాకీ రు205-60 లకు దావా చేయగా ప్రతివాదికి నోటీసు నిమిత్తము ది 10-2-59 కు వాయిదా అయి యున్నది. సదరు వాయిదా తేదీన ఉదయం 11 గంటలకు కోర్టులో హాజరై ఆక్షేపణ లున్న తెలియపర్చుకొనవలసినది. లేని యెడల పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

కె. సాలమన్,

వాది తరఫు వకీలు,

30-1-59.

మెండరు నోటీసు

తణుకు తాలూకాలోని భట్లుమగుటూరు పంచాయితీ యేరియాలో ఈక్రింది పనులు చేయుటకై మెండర్లు ది 9-2-59 మధ్యాహ్నము 4 గంటల వరకు సదరు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడును. వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

(1) మెయిన్‌రోడ్డు రిపేరు: ఎస్టిమేటు మొత్తము - రూ. 3000/- లు, ధరావతు సొమ్ము - రూ. 150/- లు,

(2) ఊరచెర్వు రిపేరు: ఎస్టిమేటు మొత్తము - రూ. 4000/- లు, ధరావతు సొమ్ము - రూ. 200/- లు.

లోలభట్టు సుబ్బరాజు,

ప్రెసిడెంటు.

భట్లుమగుటూరుపంచాయితీ, 30-1-59.

ప్రకటన

దివితాలూకా అవనిగడ్డ కాపరస్తులు కూరపాటి సూర్యనారాయణగారు వారి కుటుంబ ఆస్తిలో తన భాగము వదలుకుని, దాన విక్రయార్హత లేకుండా జీవితకాలము అయినకు అనుభవించునట్లు చిరువోల్లంక ఆస్తినిమాత్రం వుంచుకుని మిగిలిన ఆస్తి యావత్తు వారికు మారులు లక్ష్మీనరశింహారావు, వెంకటచలపతిరావులకు సర్వహక్కులతోను సమానముగా పంచిన్ని, జీవితకాలము అనుభవించుటకు వుంచుకున్న ఆస్తిని, సదరు సూర్యనారాయణగారు వారి భార్య కనకదుర్గాంబల అనంతరం కుమారులకు సమానముగా సర్వ హక్కులతోను పంచుకొనునట్లున్నూ ది 4-5-1957 తేదీన పార్టిషన్ సెటిల్‌మెంటు వ్రాసియున్నారు. ఇప్పటికి సంవత్సరంనుంచి వారు వయోవృద్ధ